SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. NO 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 30

విజయవాడ, మంగళవారం 30—4—1968 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు : 12 పైసలు

ఆంధ్రపత్రిక వి. దా వివరాలు

	పోస్టు ద్వారా రు. పై.	ఏజంటుద్వారా రు. పై.
ఏడాదికి	51 00	44 00
6 నెలలు	25 50 —	22 00
3 నెలలు	12 75 —	11 00
1 నెల	4 25 —	3—75

మేనేజరు, ఆంధ్రపత్రిక

అందమునకు. నాణ్యతకు. సింగార్ నగల నే! వాడండి! కేటలాగు ఉచితం. సింగార్ గోల్డు కవరింగ్ వర్క్స్ (రిజిస్టర్డు) H.O. మచిలీపట్నం (A.P.).

ఉక్కుఫర్నిచర్, మిఠాయి పరిశ్రమలపై ఎక్సైజ్ సుంకంలో కొంత రాయితీ

ఫైనాన్స్ బిల్లు ప్రతిపాదిస్తూ మొరార్జీ వెల్లడి

ప్రభుత్వంవద్ద ఐదేళ్ల డిపాజిట్లపై సంపదపన్ను రద్దు: బడ్జెట్ ప్రతిపాదనలలో స్వల్పమార్పులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29:

పన్నుల ప్రతిపాదనలలో కొద్దిపాటి మార్పులను ప్రకటిస్తూ ఉప ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ లోక్‌సభలో నేడు ఫైనాన్స్ బిల్లును ప్రతిపాదించారు.

ప్రభుత్వం వద్ద 5 సంవత్సరాల పరిమితి గల డిపాజిట్లపై సంపదకు సంబంధించిన పన్నును మినహాయించారు.

ఉక్కు ఫర్నిచర్‌ను తయారు చేసే చిన్న తరహా యూనిట్లకు, మిఠాయి తయారు చేసే పరిశ్రమలకు కొంత వరకు ఎక్సైజు విధింపులో మినహాయింపు కలుగ చేశారు.

పరోక్షపు పన్నులకు సంబంధించిన ప్రతిపాదన విషయంలో ఎలాంటి మార్పు అవసరం లేదని అన్నారు.

ఏ ఆర్థిక సంవత్సరంలో నయినా రూ. 50 వేల వరకు గడ్డిమ్మ స్థాయిగా ఉక్కు ఫర్నిచర్‌పై మొత్తం రాయితీ కలుగ చేయడం జరుగుతుందన్నారు. మొత్తం సాలుకు ఉత్పత్తి రెండు లక్షలు మించని ఉక్కు సామాగ్రిని తయారు చేసే వాటి విషయంలో మొదట 50 వేలకు మినహాయింపు ఉంటుందన్నారు.

చాక్లెట్లు, వగైరాలు తీపి పదార్థాలు తయారు చేసే వాటి విషయంలో ఏ ఆర్థిక సంవత్సరంలో నయినా 20 టన్నులపైమినహాయింపు యివ్వడం జరుగుతుంది. సాలుకు 40 టన్నులకు మించని ఉత్పత్తి చేసే వాటికి కూడా యీరాయితీ వర్తిస్తుంది.

సంపద గుప్తంగా ఉంచినందుకు పన్ను చెల్లింపుదారుపై అనారోగ్య చర్యలు తీసుకునే ఘట్టాలలో బుజువు పరచుకో వలసిన బాధ్యతను పన్ను చెల్లింపుదారుకు బదిలీ చేసే ముందు మదింపు చేయబడిన సంపదకు లెక్క చూపిన సంపదకు ఉండదగిన తేడాను 20 శాతం నుంచి 25 శాతానికి పెంపుదల చేయాలని ఆర్థిక మంత్రి ప్రతిపాదించారు.

నిజాయితీ గల పన్నుల చెల్లింపుదారులు యిబ్బందిపడకుండా ఉండే నిమిత్తం మరొక రక్షణ కల్పిస్తున్నామని, అన్నుల విలువ తగ్గించి సంపదను గుప్తంగా ఉంచినందుకు విధించే అపరాధాన్ని ఆప్షిలేట్ ట్రిబ్యునల్ ఆ ఆస్తి విలువ విషయంలో నిర్ణయం చేసిన అనంతరమే వసూలు చేయాలని ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతుందని శ్రీ దేశాయ్ చెప్పారు.

పన్ను మదింపులో ప్రయాణపు ఖర్చుకు సంబంధించిన ప్రమాణబద్ధమైన మినహాయింపు సౌకర్యాన్ని 1968—69 మదింపు సంవత్సరానికి వర్తింప చేయడం, వ్యవసాయ ప్రాతిపదికగా గల పరిశ్రమలలో ఏరువులు వగైరాలక్రింద అయే ఖర్చుకు, ఇచ్చే నిర్ణీతమైన మినహాయింపు సౌకర్యాన్ని పశుపోషణ పాడి పరిశ్రమలు, కోళ్ల పెంపకం వగైరాలకు అయే ఖర్చులకు కూడా యివ్వడానికి నిశ్చయించినట్లు, ఆర్థిక మంత్రి పేర్కొన్నారు.

పరోక్షపు పన్నులలో రెండు మార్పులను ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఒకటి ఆభరణాలు చబుసు చేసిన ఎక్స్‌ట్రాలను విద్యుత్ సహాయంతో అడ్డకం వగైరాలు చేసినపుడు విధించే సుంకానికి ఉన్న మినహాయింపును ఉపసంహరించడం రెండవది—అల్లిక కుట్టు దుస్తులు వగైరాల మీద విధించే సుంకం సమానంగా వుండే విధంగా చేయడానికి టారిఫ్ విలువలు నిర్ణయించడం.

ఎకరాకు రు. 20 లేక 25 జొన్నలు

డ్రైనేజి సెస్ వసూలు

'మే' ఆఖరులో రైతు ప్రతినిధుల సమావేశం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 29 : మురుగు కాలవల మరమ్మత్తు చేయటానికి మురుగు పారుదల సెస్సు వసూలుచేసే సందర్భంలో మేనెలాఖరులో, విజయవాడలో కృష్ణా—గోదావరి డెల్టా రైతు ప్రతినిధుల, ప్రజా ప్రతినిధుల సమావేశం ఏర్పాటుచేయబడుతుంది" అని నీటిపారుదల శాఖామంత్రి శ్రీ జీలం సిద్దారెడ్డి వేద సచివాలయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలియజేశారు.

శ్రీ సిద్దారెడ్డి ఇలా చెప్పారు: "ఈ సమావేశానికి శాసన సభ్యులు,సంచాయితీసమితి అధ్యక్షులు, రైతు ప్రతినిధులు హాజరవుతారు. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈ సభకు వస్తారు. ఎకరానికి 20 లేక 25 రూపాయల చొప్పున ఈ సెస్సు వసూలు చేయటాని ప్రభుత్వమువారు ఆలోచిస్తున్నారు. ఇందు నిమిత్తము ఒక బిల్లు, శాసన సభ జూన్ సమావేశంలో తేదలచాము. కృష్ణా, గోదావరిడెల్టాలలకి 22 లక్షల ఎకరాల భూమికి ఈ పథకం లాభిస్తుంది. మిత్రా కమిటీ సిఫార్సుల మనుసరించి వేలాది ఎకరాల పంటకు మురుగు మునుగుటం తప్పించటానికి ప్రభుత్వం ఈ పథకం తలపెట్టింది. మిత్రా కమిటీవారు 30 కోట్ల రూపాయలు తమ్మిలేరు, ఉప్పుటేరు, ఎర్రకాల్వ, బుడమేరు, మున్నగు సభకాల నిమిత్తం ఖర్చు అవుతుందని అంనారా వేశారు. రైతులు ఈ నిష్పత్తిలో సంపూర్ణంగా సహకరించగలరని ఆశిస్తున్నాము."

ఇందిరాగాంధీ, సెలాసీల చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29:

ఇథియోపియా చక్రవర్తి హెయిలీసెలాసీ, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీలు నే డిక్కడి మొదటి పర్యాయం చర్చలు జరిపినప్పుడు విబంధరాజ్యాల అధినాయకుల జరగాలన్న టిటో ప్రతిపాదనకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపినట్టు తెలుస్తున్నది.

రాష్ట్రపతి భవన్‌లో ఒక గదిలో 80 నిముషాల సేపు జరిగిన ఈ సమావేశంలో వియత్నాం, పశ్చిమాసియా, భారత్—పాకిస్తాన్ సంబంధాలు ముఖ్యమైన విషయాలు ప్రస్తావనకు వచ్చినవి.

ప్రాథమిక శాంతి చర్చలకు అమెరికా, ఉత్తర వియత్నాంలు ఇంకా స్థల నిర్ణయం చేసుకోనక పోవడం విచారకరమని శ్రీమతి ఇందిరాగాంధి చెప్పినట్టు తెలుస్తున్నది. ఈ ఆలస్యంవల్ల, వియత్నాంలో ఉద్రిక్తతలు ఇంకా పెరగడానికి దారి తీయ వచ్చునన్న అభిప్రాయాన్ని ఆమె వ్యక్తం చేశారు.

అధ్యక్షుడు జాన్సన్ శాంతి ప్రయత్నం వల్ల ఏర్పడిన ఆశాపూరితమైన వైఖరిని గురించి ఇథియోపియా చక్రవర్తి ప్రస్తావించారు కాని, ఇది ఇంకా కార్యక్రమ దశలోనే

(మిగతా 6 వ పేజీలో)

?? వస్తున్నాడు! జాగ్రత్త! గూఢచారులకు గూఢచారి! 'ఇండియన్ జేమ్స్ బాండ్'! 36 మంది విదేశీ సుందరీ మణులతో వస్తున్నాడు! స్పై ఇన్ రోమ్ భయంకర గూఢచారి హిందీ కలర్ చిత్రం

అమెరికాలో ఇద్దరు కోటీశ్వరులు

న్యూయార్కు, ఏప్రిల్ 29: అమెరికాలో అందరికంటే అత్యధిక భాగ్యవంతులయిన యిరువురి పేర్లను ఫార్చ్యూన్ మేగజైన్ పేర్కొన్నది. వారి పేర్లు శ్రీ జె. పాల్ గెట్టీ, శ్రీ హోవర్డ్‌హ్యూస్, అని పేర్కొని వీరిద రినే బిలియనీర్‌లని పిలవటానికి వీలు ఉన్నదని ఆ మేగజైను తెలియచేసింది.

అమెరికాలోని "సెంటీ మిలియనీర్‌లు" అనే శీర్షిక క్రింద ఒక వ్యాసములో ఆ మేగజైను యీ విషయాన్ని నెల్లడించింది.

చమురు పారిశ్రామికవేత్త గెట్టీ స్థిరచరాస్తులు విలువ ఉదారంగా లెక్కగడితే 1,338,417,316 డాలర్‌లు వుంటుందనిమేగజైను అంచనా,కట్టింది. హోవర్డ్‌హ్యూ(ఫైనాన్షియర్) ఆస్తి విలువ ఉదారంగా లెక్క కడితే 1,373,000,000 డాలరులు వుంటుందని తెలియవచ్చింది.

కచ్ సత్యాగ్రహం: 83 గురి అరెస్టు

భుజ్, ఏప్రిల్ 29: కచ్ సత్యాగ్రహంలో నిషేధాజ్ఞ ఉల్లంఘించిన 83 గురిని ఇవాళ అరెస్టు చేశారు. ఇవాళటి సత్యాగ్రహులజట్టులో అంజార్ పట్టణంనుంచి వచ్చిన 16 మంది విద్యార్థులు, మధర్ పూర్‌నుంచి వచ్చిన మరో 23 గురు విద్యార్థులు వున్నారు.

బియ్యం అధికోత్పత్తిపై 100 చోట్ల ప్రయోగాలు

బియ్యం పరిశోధన వర్క్‌షాప్ నిర్ణయం

8వ కాలం తరువాయి

హైదరాబాద్, ఏప్రిల్ 29 : అధికోత్పత్తి, ఎరువుల వాడకం, కీటకాల నివారణలపై దేశంలోని వివిధ ప్రాంతాలలో వందకు పైగా ప్రయోగాలు జరపాలని ఇచ్చట జరిగిన బియ్యం పరిశోధనా వర్క్‌షాప్ నిర్ణయించింది.

అఖిలభారత బియ్యం అభివృద్ధి సమన్వయ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశం నిన్న ముగిసింది. సమావేశంలో వివిధ రాష్ట్రాల వ్యవసాయశాఖల ప్రతినిధులు, వ్యవసాయ విశ్వవిద్యాలయప్రతినిధులు, పరిశోధనసంస్థల ప్రతినిధులువిదేశీసంస్థల ప్రతినిధులు, అంతర్జాతీయ బియ్యం మండలి ప్రతినిధులు 100 మందికి పైగా హాజరైనారు.

ఈ సంవత్సరం పరి ఖరీఫ్‌పంటకు తగు కార్యక్రమాన్నికూడా వర్క్‌షాప్‌నిర్ణయించింది. ఈ కార్యక్రమం అమలు బాధ్యతను ఇద్దరు సమన్వయ కర్తలకు అప్పగించబడింది.

గత సంవత్సరం జరిపిన పరిశోధనవలన ఐ.ఆర్. 8 రకం పరి ఇప్పటికీ అత్యధిక రాబడి కలిగినదని ఈ సమావేశం అభిప్రాయపడింది.

—:o:—

ఆంధ్రలో దుర్భిక్ష నివారణ

కేంద్ర సహాయంపై త్వరలో నిర్ణయం: మొరార్జి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: ఆంధ్రప్రదేశ్‌లో దుర్భిక్ష నివారణ చర్యలకై ఆర్థిక వనరు లెంత అవసరమవుతాయో అన్న అంశం పరిశీలించి మదింపు చేసేటందుకు, రాష్ట్రంలో పర్యటించిన కేంద్ర బృందం తమ నివేదికను యిప్పుడే అందజేసింది అని ఉపప్రధానమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ శ్రీ ఎమ్. ఎస్. రెడ్డికి జవాబుచెప్పారు. పాత రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయదగు సహాయమొత్తం విషయంలో ఒక నిర్ణయం త్వరలోనే తీసుకొనబడగలదు అని ఆయన చెప్పారు. (యు.ఎన్.ఐ.)

—:o:—

హైదరాబాద్, ఏప్రిల్ 29 : సుల్తాన్ బజార్‌లోని యూనివర్శిటీ స్త్రీల కళాశాల విద్యార్థినులు, అధ్యాపకులు కలసి కోయిన బాధితులు నిధికి 130 రు.లను విరాళం ఇచ్చారు.

ఆరబ్ రాజ్యాల లీగ్ ప్రధాన ప్రతినిధి శ్రీ అబ్దాస్ సెయిద్ ఎల్—నస్రీ పతిసమేతంగా ఈ 26 వ తేదీన హైదరాబాద్ వచ్చారు. బేగంపేట విమానాశ్రయంలో వారు దిగినప్పటి చిత్రం.

తిమ్మారెడ్డి వ్యాఖ్యలదర్యాప్తుకు పార్లమెంటరీ సంఘం

లోక్‌సభలో వివిధ పక్షాలసభ్యుల పటుదల

'హరిజన' సమస్యపై తిరిగి పెద్దపెట్టున రభస : దేశీయాంగ మంత్రి, ఆంధ్ర గవర్నర్ ముఖ్యమంత్రులపై సభ్యుల దాడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

హరిజనులపై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డి చేసిన వ్యాఖ్యపై ఇవాళ మళ్ళీ లోక్‌సభలో పెద్ద పెట్టున దుమారం చెలరేగింది. శ్రీ తిమ్మారెడ్డి వ్యాఖ్యలకు సంబంధించి యదార్థ విషయాలను తెలుసుకోడంలో కేంద్రం జాగు చేస్తున్నందుకు సభ్యులు విరుచుకుపడ్డారు.

సభలో వివిధ పక్షాలకు చెందిన సభ్యులు దర్యాప్తు నిమిత్తం పార్లమెంటరీ సంఘాన్ని నియమించాలని పట్టుబట్టారు. ముఖ్యమంత్రి ఈ వ్యవహారం పరిశీలిస్తున్నారని, మే 4వ తేదీ ఆ ప్రాంతంలో నారి నన్న సంబంధ నివేదిక వస్తుందని దేశీయాంగ మంత్రి శ్రీ చవాన్ చెప్పారుకాని ఆ జవాబు సభ్యులకు తృప్తి కలిగించలేదు.

గంటసేపటికి సభలో చెప్పుపెట్టిన కేకలు, అరుపులతో గందరగోళం జరిగింది.

జనసంఘం సభ్యుడు శ్రీ కిష్టర్‌లాల్‌గుప్తా, స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ ఎన్. జి.రంగా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పార్లమెంటుకు అగౌరవంగా చూస్తున్నారని ఆరోపించారు. కొంత మంది ఆంధ్ర ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేయాలన్నారు.

అన్ని పక్షాల నుంచి తీవ్రమైన ఒత్తిడి వచ్చినా, దేశీయాంగ మంత్రి చవాన్ మాత్రం తాను ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రి చెప్పే దానినిబట్టే, నిదుల నలసి ఉంటుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నివేదిక సమర్పించిన తరువాత ఈ విషయంపై తన అభిప్రాయం సభలో చెప్పుతానని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి, ఈ ఉదంతానికి పూర్తిగా బాధ్యులు కార్యక్రమం చేసుకున్నారని, పక్షపాతం తమ నివేదిక సంప్రదాయపు ఒక ఉదయమే తమకు (చవాన్‌కు) చెప్పారని శ్రీ చవాన్ చెప్పడంతో

సభలో వివిధ పక్షాలకు చెందిన సభ్యులు దర్యాప్తు నిమిత్తం పార్లమెంటరీ సంఘాన్ని నియమించాలని పట్టుబట్టారు. ముఖ్యమంత్రి ఈ వ్యవహారం పరిశీలిస్తున్నారని, మే 4వ తేదీ ఆ ప్రాంతంలో నారి నన్న సంబ నివేదిక వస్తుందని దేశీయాంగ మంత్రి శ్రీ చవాన్ చెప్పారుకాని ఆ జవాబు సభ్యులకు తృప్తి కలిగించలేదు.

గంటసేపటికి సభలో చెప్పుపెట్టిన కేకలు, అరుపులతో గందరగోళం జరిగింది.

జనసంఘం సభ్యుడు శ్రీ కిష్టర్‌లాల్‌గుప్తా, స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ ఎన్. జి.రంగా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పార్లమెంటుకు అగౌరవంగా చూస్తున్నారని ఆరోపించారు. కొంత మంది ఆంధ్ర ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేయాలన్నారు.

అన్ని పక్షాల నుంచి తీవ్రమైన ఒత్తిడి వచ్చినా, దేశీయాంగ మంత్రి చవాన్ మాత్రం తాను ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రి చెప్పే దానినిబట్టే, నిదుల నలసి ఉంటుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నివేదిక సమర్పించిన తరువాత ఈ విషయంపై తన అభిప్రాయం సభలో చెప్పుతానని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి, ఈ ఉదంతానికి పూర్తిగా బాధ్యులు కార్యక్రమం చేసుకున్నారని, పక్షపాతం తమ నివేదిక సంప్రదాయపు ఒక ఉదయమే తమకు (చవాన్‌కు) చెప్పారని శ్రీ చవాన్ చెప్పడంతో

అనేక మంది సభ్యులు, ఈ వ్యవహారాన్ని దర్యాప్తు చేయడానికి పార్లమెంటరీ సంఘాన్ని నియమించాలని, ఇటువంటి సంఘాన్ని నియమించలేనని, అలాంటి సంఘాన్ని ఏర్పాటు చేయాలని అంత పట్టుబడనా ఉంటే, ఇందుకు సంబంధించి సభలో ఒక తీర్మానం ప్రతిపాదించవచ్చునని సభాపతి చెప్పారు. అయితే తీర్మానాన్ని ప్రతిపాదించడానికి సభ్యులలో ఎవరూ ముందుకు రాలేదు.

కొంత సేపటి క్రి ఎ. టి. పాండేయా, (జన సంఘ) సభా నిబంధనలను సస్పెండ్ చేసి సంఘాన్ని నియమించే విషయం చర్చించాలంటూ ఒక తీర్మానాన్ని ప్రతిపాదించడానికి నోటీసు ఇచ్చారు.

ఈ తీర్మానాన్ని పరిశీలించి రూలింగ్ ఇవ్వడానికి సభాపతి చెప్పారు. అంతటిలో బి 'భాజపా' నిరాశ సమయానికి వాయిదా పడింది.

సభాపతి నిర్ణయం కోసం రెండటినిరీక్షించేయుంటూనికి రాజీపేయా అంగీకరించారు.

ఇంతకు ముందు, ఎస్. ఎస్. పి. సభ్యుడు రాజారే, మరి నలుగురు కలసి ప్రతిపాదించిన సవరణ తీర్మానంపై శ్రీ చవాన్ మాట్లాడుతూ, శ్రీ తిమ్మారెడ్డి, తాను చెప్పినట్టుగా తమకు అందించిన వ్యాఖ్యలు ఖండించారన్న సంగతి సభవారి దృష్టికి తెచ్చారు. ఆ వార్త "అభిరుచులు" అంటూ ప్రెసిడియల్ పత్రిక నిలేఖరి పత్రికకు ఆ వార్త సంపే ముందు తనమీగి నిజానిజాలను ఆరా తీయనందుకు విచారం తెలిపారని కూడా చవాన్ అన్నారు.

దానిపై సభలో సభ్యులు ఆగ్రహావేశాలను వ్యక్తం చేస్తూ, శ్రీ రెడ్డి "యదార్థాలను" దాచి నేయాలని చూస్తున్నారని, ఆయనను బర్తరఫ్ చేయాలని అన్నారు.

ఢిల్లీ నుంచి ఈ విషయాన్ని దర్యాప్తు చేయడానికి పంపిన అధికారి నివేదిక,హైదరాబాదు నుంచి నలుగురు పత్రికా నిలేఖరులు శ్రీ తిమ్మారెడ్డి హరిజనులపై చేసిన వ్యాఖ్యలు ధృవ పరుస్తూ చేసిన ప్రకటన సభ ముందుంచాలని శ్రీ గుప్తా కోరారు.

దేశీయాంగ మంత్రి చవాన్, ఈ విషయాన్ని నివేదిక పంపాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని కోరామని, ఇంతకు నాటికో ఇందుకు సంబంధించిన మంత్రి ప్రకటనకై ఆధారపడ లేనని తెలియ జేశారు.

శ్రీ శ్రీధరన్ (ఎస్. ఎస్. పి) దేశీయాంగ మంత్రి తిమ్మారెడ్డికి, పార్లమెంటుకు మధ్య కేవలం పోస్టాఫీసు మాదిరి వ్యవహరిస్తున్నారని వర్ణించారు. రాష్ట్ర గవర్నర్ రాజ్యాంగంలో పరోక్ష ఇష్టమైనదిగా హరిజనులు హక్కులను కాపాడటంలో తన విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తించ లేదని, ఆయనను తప్పించి హరిజనుల్ని

గవర్నర్‌గా నియమించాలని సూచించారు.

చంద్రజిత్ యాదవ్ (కాం) కూడా ఈ వ్యవహారాన్ని దర్యాప్తు చేయడానికి పార్లమెంటరీ సంఘాన్ని నేయాలని కోరడం కొంత అభ్యంతరం కలుగజేసింది.

ఈ వ్యవహారం రెండవసారి చర్చకు వచ్చినా కూడా యదార్థాలను దేశీయాంగమంత్రి సభవారికి తెలుపలేకపోయారని, మే 5 వరకూ ఆగమంటున్నారని ఇది విచిత్రంగా ఉన్నదని

(మిగతా 6 వ పేజీలో)

తిమ్మారెడ్డి బర్తరఫ్ చేయాలి

రాష్ట్రపతికి 50మంది ఎం. పి ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 : హరిజనులపై వ్యాఖ్యానం చేసినట్లు ఆరోపించబడినందుకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖా మంత్రి శ్రీ తిమ్మారెడ్డిని తక్షణమే బర్తరఫ్ చేయాలనీ, దేశంలో షెడ్యూల్డ్ తరగతులపై జరుగుతున్న అత్యాచారాలపై న్యాయవిచారణ జరపాలనీ కోరుతూ నిన్న మందికి పైగా పార్లమెంటు సభ్యులు నేడు రాష్ట్రపతిని కోరారు.

రాష్ట్రపతికి పార్లమెంటు సభ్యులు నేడు ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పిస్తూ జరిగే దేదు ఏదో జరిగిపోయిందనీ, దానిని రూపు మాపడానికి, దశాబ్దాలు పడుతుందనీ పేర్కొని, తమిలాంటి వ్యాఖ్యానం చేయలేదని మంత్రి చేసిన ఖండనకు తాము సంతృప్తి చెందజాలమని తెలిపారు.

ఈ పెద్దమనిషి మంత్రిగా ఒక్కరోజు కొనసాగినప్పటికీ, అది మన రాజ్యాంగం ఇచ్చిన హక్కులకు, రక్షణలకు పూర్తిగా విరుద్ధం కాగలదనీ, అది జాతి గౌరవానికి తీరని కళంకం కాగలదనీ ఈ పత్రంలో పేర్కొన్నారు.

ఈ పత్రం రాసినవి: ప్రధానమంత్రితో, దేశీయాంగమంత్రితో, ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌కు, ముఖ్యమంత్రితో పంపారు. (తిమ్మారెడ్డి చేశారన్న వ్యాఖ్యలోని) అలాంటి భావాలు గల వ్యక్తిని కోర్టులోగాని, శాసనసభలోగాని, పార్లమెంటులోగాని బహిరంగంగా విచారించి, శిక్షించడం న్యాయమన్నారు.

"రాజ్యాంగాన్ని గౌరవించడమో, పేరన్నవి కాపాడడమో నిశ్చయించుకోవలసినది మీరే"నని రాష్ట్రపతికి తెలిపారు. దేశంలో పదికోట్లమంది షెడ్యూల్డ్ తరగతులవారున్నారనీ, వీరు తమను తన్నించుకొనడానికి, బాదలు పెట్టించుకొనడానికి అణగిమణగి ఉండరాదన్నారు. ఇతర వెనుకబడిన తరగతులవారు ఇంకా ఎన్నో వేలమంది ఉన్నారనీ, వీరు తమను పై అంతస్తులవారు తక్కువగా చూడడానికి అంగీకరించరనీ పేర్కొన్నారు.

కంచికచర్లలో హరిజన బాలుని సజీవ దహనం సంఘటనసహా ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన దారుణ సంఘటనలను ప్రస్తావించి, కేంద్రంగాని, రాష్ట్ర ప్రభుత్వంగాని ఈ విషయాలలో సత్వర చర్యలను తీసుకోలేదన్నారు. ఈ సంఘటనలను మామూలు శాంతిభద్రతల

(మిగతా 4 వ కాలంలో)

బస్సు దురకమణ తొలగకపోతే మళ్లీ యుద్ధం తప్పదు

హైదరాబాద్ విలేఖరులగోష్ఠిలో అరబ్ రాజ్యాల లీగ్ ప్రధాన ప్రతినిధి స్పష్టీకరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 29: ఇజ్రేల్ అక్రమంగా ఆక్రమించిన అరబ్ భూభాగం నుంచి సత్వరం తొలగేట్లు చర్యరాజ్యసమితి చేయలేని పక్షంలో త్వరలోనే మరొకమారు రెండు దేశాల మధ్యయుద్ధం సంభవమని అరబ్ రాజ్యాలలీగ్ ప్రధాన ప్రతినిధి శ్రీ అబ్దాస్ సెయిద్ ఎల్. నస్ నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో సూచాయగా స్పష్టం చేశారు.

(సమంతశాంతి, సస్యత్రయ అఖిల భారత సహాసభల సందర్భంలో ఇక్కడికి వచ్చిన శ్రీ అబ్దాస్ నేడు తేల్‌వ్యూ లతిది గృహంలో విలేఖరులకు ఇజ్రేల్ అరబ్ దేశాలకు మధ్య ఏర్పడిన వివాద స్వరూపం, దాని పై వివిధ దేశాలు ముఖ్యంగా అమెరికా, రష్యా వైఖరి, శాంతి సాధనకు చర్య రాజ్య సమితి జరుపుతున్న కృషి వివరించారు.

చర్యరాజ్య సమితి రెండు దేశాల మధ్య శాంతిని స్థాపించి, ఇజ్రేల్ ఆక్రమించుకున్న భాగాలనుంచి తొలగేట్లు చేయడంలో సఫలం అగ్రమంటిని అరబ్ ప్రజలు ఎంతో ఆశతో వేచి చూస్తున్నారనీ, దాని వారిలో నమ్మకం సన్నగిల్లుతున్నదనీ శ్రీ అబ్దాస్ హెచ్చరించారు.

ఉదయం ఆటతో రేపు ఈ దిగువ కేంద్రాలలో విడుదల!
శ్రీదుర్గాప్రొడక్షన్
దంభరాయుడు
సుభరాయుడు
కడుపుబ్బనవ్వించే సంపూర్ణ హాస్యరస చిత్రం
విజయవాడ ఈశ్వర్ మహాల్
విశాఖపట్నం దసపల్లా చిత్రాలయ
గుంటూర్ శేష్ మహాల్
రాజమండ్రి జయశ్రీ
కాకినాడ సినిమా మెజెస్టిక్
నెల్లూరు విజయలక్ష్మి
తెనాలి గెయిటీ
3-5-68 నుండి ప్రారంభం!
హైద్రాబాద్.. దీపక్ శనికింద్రాబాద్.. అలంకార్
నిర్మాతలు ఎస్. వెంకటేశయ్య వి.వి. స్వామి
పూర్ణా తిలక్
NAVRANG

Tenby Pilot
టెన్‌బి పైలెట్
సిలింగ్ కోసెన్
Ref. No. C. R. 7

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పశు సంవర్ధక శాఖ

ప్రభుత్వ పశువుల ఫారం, మహానంది.

పశువుల వేలం నోటీసు

మహానంది ప్రభుత్వ పశువుల ఫారంకు చెందిన ఒంగోలు జాతి ఆవులు 3, దూడలు 17, లేగదూడలు 11, ట్రాక్టరుయొక్క వ్యవసాయ పరికరములు (Mould Bould Plough; Disc Harrow Seed Attachment) కాని వస్తువులు శనివారము 4—5—68 తేదీ ఉదయం 10 గంటలకు ప్రభుత్వ పశువుల ఆస్పత్రి, సాయంత్రం లహిరంగముగా వేలము చేయబడును.

వేలము షరతులు :

1. వేలములో పాల్గొన దలచినవారు రు. 100/— (లక్షరూపాయల నూరు రూపాయలు) ధరావత్తు చెల్లించవలయును.

2. వేలములో గెలుపొందినవారు పాట మొత్తమును, రూపాయకు 0—03 పైసా చొప్పున సేల్సుటాక్సుతో సహా వెంటనే చెల్లించి రసీదును పొంది పశువులను సొమ్ములను తీసుకొనిపోవలయును.

3. వేలములో గెలుపొందినవారికి ఎరి ధరావత్తు సొమ్ము వేలము ముగిసిన వెంటనే వాపసు యివ్వబడును.

4. ఏ కారణము తెలుపకయే వేలము ఆపు చేయుటకు గాని, మరి ఇతర తారీఖునకు మార్చుటకుగాని మహారం పెండెంటువారికి హక్కులు గలవు.

పశువులను, సామానులను ప్రభుత్వ పశువుల ఫారం ఆవరణలో 3—5—68 తేదీ యంత్రం వరకు చూడవచ్చును. ఇతర వివరములు మహారం పెండెంటు, ప్రభుత్వ పశువుల ఫారం, మహానందినుండి పొందవచ్చును.

భూమా శేషిరెడ్డి,
మహారం పెండెంటు,
ప్రభుత్వ పశువుల ఫారం, మహానంది.

ట్రాన్సిస్టర్లు

నెలకు రు. 10 ల వాయిదాల పద్ధతిన జపాన్ మోడల్ ఆల్‌వేవ్‌ల్స్ 3 బ్యాండ్ ట్రాన్సిస్టరు పొందండి. Prince Traders, P. Box 1406, Delhi 6.

పిఠాపుర పురపాలక సంఘం

టెండరు నోటీసు

పిఠాపుర పురపాలక సంఘములో స్వీపర్లు మరియు స్కావెంజర్లు నిమిత్తము 28 ఇండ్లు కట్టు నిమిత్తము (ఎస్టిమేటు మొత్తం రు. 47,500/—) వీలువేసిన కోటేషన్లు ది. 10—5—1968వ తేదీ సాయంత్రము 4 గంటలవరకు పిఠాపురం మునిసిపల్ ఆఫీసులో మునిసిపల్ కార్యదర్శి వారికే చేరి కొనబడి అదేరోజు సాయంత్రము 4—30 గంటలకు తెరువబడును. షెడ్యూల్సు మొదలగునవి 8—5—68 న తేదీలోపున ఆఫీసు పనిచేయు దినములలో వ్రాత పూర్వకముగా వ్రాసి ఉచితముగా పొందవచ్చును. కోటేషను ఆమోదించిన 3 రోజులలో ఆమోదింపబడిన కోటేషనుదారు రు. 2375/— డిపాజిట్టు కట్టవలయును.

శ క్రట రీ.

భారత ప్రభుత్వము

మహారవ్యవసాయమంత్రిత్వశాఖ

(ఆహారశాఖ)

టెండరు నోటీసు

కడలూరు పోర్టు వద్ద రెండు సంవత్సరములు ప్రభుత్వముచే నిర్మాయించుటేదీమొదలు క్లియరెన్సు -కం—స్టోరేజ్ కంట్రాక్టర్లుగ నియమించ బడుటకు రీజినల్ డైరెక్టర్(ఫుడ్) దక్షిణ ప్రాంతము, 35, హడోస్‌రోడ్, మద్రాసు—6 వారికే సీలువేసిన టెండర్లు 16—5—1968 తేది సా. 4 గంటల వరకు కోరబడుచున్నవి. అందనా ఖరీదు: పద్నాలుగు లక్షల డెబ్బయి మూడు వేల రూపాయిలు. టెండరు ఫారములు సెట్టు ఒకటికి ఖరీదు రు 15/—. టెండర్లు రీజినల్ డైరెక్టర్ (ఫుడ్) మద్రాసు—6 వారికి 16—5—68 సా. 4 గంటలలోగా చేరవలెను. టెండరు ఫారములు వారి కార్యాలయములో 1—5—1968 తేదీనుంచి అమ్మకము జరుగును. టెండర్లు 17—5—1968 తేది ఉ. 11 గంటలకు రీజినల్ డైరెక్టర్ (ఫుడ్) 35 హడోస్ రోడ్, మద్రాసు—6వారి కార్యాలయములోతెరవెదరు.

తిరుమల - తిరుపతి దేవస్థానములు, తిరుపతి

టెండరు నోటీసు

R. O. C. No. ADV. 29/EE/68 తే 20-4-'68

క్రింద వివరించిన పనులకు తిరుమల తిరుపతి దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారికి ఎలుపేసిన టెండరు రిజిస్టర్డు కంట్రాక్టర్ల వద్దనుండి కోరబడుచున్నవి. ఈ టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, తిరుమల, తిరుపతి వారికి తే 29-5-1968 సా 3-00 గం॥ లోగ అందకుముందుగా రిజిస్టర్డు సంస్థలకు టెండర్లు అందుకొనుటకు నిర్ణయించబడిన ఆఖరు తేదీకి ముందుగా ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్ లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి వారిచే చెల్లించబడునటు చలానా రూపంలోనిగాని, టెండరు డాక్యుమెంటు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, తిరుమల, తిరుపతి దేవస్థానములు, తిరుపతి సూపరింటెండింగ్ ఆఫీసు నందైన మన్నికైన సొమ్ము కట్టి టెండరు ఆంగీకరించు అధికారి వీ టెండరునగాని లేక అన్ని టెండర్లనుగాని తోసి కారణము తెలుపకయే నిరాకరించు అధికారము కలిగియున్నారు.

వరుస నెం.	పని పేరు	పని విలువ	ధరావతు సొమ్ము	గడువులోపల పూర్తి చేయవలసిన కాలము	టెండరు డాకుమెంటు వెల
1.	2.	3.	4.	5.	6. 7.
		రు.	రు.		రు.
1.	T. R. నెం. 56—తిరుపతి ఆలిపిరి రోడ్‌లో 12 క్వార్టర్లు గల 'ఎ' టైపు గృహములు నిర్మించు పని బ్లాకు నెం: 3	1,25,600	3,140	L.S.	18 నెలలు 10
2.	T. R. నెం. 57—డిటో—పని బ్లాకు నెం. 4	1,25,600	3,140	L.S.	18 నెలలు 10
	T. R. నెం. 58—తిరుపతి కే.టి.ఆలిపిరి రోడ్‌లో 18 క్వార్టర్లు గల 'డి' టైపు నివాస గృహములు నిర్మించు పని - బ్లాకు నెం: 4	1,57,700	3,950	L.S.	18 నెలలు 10
4.	T. R. నెం. 59—డిటో—పనిబ్లాకు నెం:5	1,57,700	3,950	L.S.	18 నెలలు 10
5.	T. R. నెం. 60—డిటో—పని బ్లాకు నెం : 6	1,57,700	3,950	L.S.	18 నెలలు 10
6.	T. R. నెం 61—తిరుపతి2, 3వ క్వార్టరు ఎదురుగా ప్రవాహ గోడ, మేనరికి మురుగు నీటి కాలువ కట్టు పని	1,35,000	3,380	L.S.	6 నెలలు 10
7.	T. R. నెం 62—అంతర్వేదిలో సత్రం కట్టు పని.	1,90,000	4,750	L.S.	18 నెలలు 10
8.	T. R. నెం. 63—తిరుపతి కే. టి. కాలనీలోని రోడ్‌కు కంకర, నల్లకప్పు వేయుట.	23,500	590	L.S.	4 నెలలు 10
9.	T. R. నెం. 64—మిట్టపాళెయంనుండి శ్రీవారి మెట్టు వరకు నల్లకప్పు పైభాగము మరుగు వేయుట.	29,800	745	L.S.	3 నెలలు 10
10.	T. R. నెం. 65—తిరుమల కారు పార్కు మరియు బస్ స్టాండుకు అభివృద్ధి పనులు మరియు ఆప్రోచి రోడ్డు వేయు పని అండర్ గ్రౌండ్ మురుగు నీటి పారుదల ఏర్పాట్లు వేయుట	2,77,000	6,930	L.S.	రోజులు 14

టి. టి. డి. తిరుపతి, 22-4-68

(సం) ఎస్. చంద్రరాజు,
ఫర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఈ నెల 20 వ తేదీన గోరఖ్‌పూర్‌లో 33 కోట్ల రసాయనాలు ఎరువుల యంత్రాగారాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

వియత్నాంలో శాంతిసాధనకు వెంటనే చర్చలు జరగాలి

ఇథియోపియా చక్రవర్తి, రాష్ట్రపతి హుస్సేన్‌ల విజ్ఞప్తి

జాతి విచక్షణ కొనసాగనిస్తే వినాశనం తప్పదని హెచ్చరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:

వియత్నామ్ యుద్ధానికి శాంతియుత పరిష్కారం సాధించేందుకు వీలుగా అమెరికా, ఉత్తర వియత్నామ్‌లమధ్య త్వరలో సంప్రదింపులు జరపాలని ఇథియోపియా చక్రవర్తి హెయిలీ సెలాసీ, రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్‌లు నేటిరాత్రి ఒక ప్రకటనలో విజ్ఞప్తిచేశారు.

సెలాసీ గౌరవార్థం రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ నేటిరాత్రి రాష్ట్రపతి భవన్‌లో విందుచేశారు.

ఆఫ్రికాలో జాతివివక్షణకు స్వస్తి జరగాలనికూడా ఇద్దరు నాయకులు కోరారు.

ఇటీవల ఢిల్లీలో జరిగిన 'అంర్టాబ్' మహాసభ సిఫారసులను పూర్తిగా అమలుపరచాలని, పనంద ఎఱిత్రియాలో వర్ధమాన దేశాలకు సమానవాటా అభించేటట్లు చూడాలని వీరు పేర్కొన్నారు. ఉభయదేశాలమధ్య అంతర్జాతీయ స్థాయిలో సహకారం ఉండడమేకాక ఆర్థికరంగంలోకూడా ఇతోధిక సహకారం అవసరమని వీరు నొక్కి చెప్పారు.

పశ్చిమాసియా యుద్ధంలో ఇజ్రేల్ ఆక్రమించుకున్న అరబ్ భూభాగాలను ఇజ్రేల్ ఖాళీచేయడం అవసరమని రాష్ట్రపతి డాక్టర్ హుస్సేన్ నొక్కి చెప్పగా, ఇథియోపియా చక్రవర్తి తన ప్రసంగంలో ఈ విషయాన్ని ప్రస్తావించలేదు.

వియత్నాం యుద్ధంలో ఉభయపక్షాలవారు ప్రాథమిక సంభాషణలకుగాను ఇంతవరకు వియత్నాంలోపలనుంచి దురభ్యుచ్చకరమని,సంప్రదింపులు ప్రారంభించేందుకు అడ్డుగా ఉన్న పరస్పర అనుమానాలు త్వరలో సమసిపోగలవని ఆశిస్తున్నానని జాకీర్‌హుస్సేన్ పేర్కొన్నారు.

అరబ్ భూభాగాలను ఇజ్రేల్ ఆక్రమించుకున్నంత కాలం మళ్లీ యుద్ధం తలయెత్తే ప్రమాదం లేకపోలేదని అన్నారు.

జాతి వివక్షణ విధానాన్ని ప్రస్తావించి, రొడీషియా, పోర్చుగీస వలసలు, దక్షిణాఫ్రికాలలో ఆఫ్రికన్ ప్రజలను అమానుషంగా హింసిస్తున్నందువల్ల ఆఫ్రికా దక్షిణ భాగంలో జాతి కలహాలు సంభవించవచ్చునని రాష్ట్రపతి హెచ్చరించారు.

ఇథియోపియా చక్రవర్తి సెలాసీ మాట్లాడుతూ, సంపన్న, పేద దేశాల మధ్య వ్యత్యాసం పెరగడానికి అనుమతిస్తే ప్రపంచంలో వినాశకర పరిణామాలు రాగలవని హెచ్చరించారు. నిరాయుధీకరణ సమస్యను ప్రస్తావించి, సంపూర్ణ నిరాయుధీకరణ సాధించబడేవరకు భారత్, ఇథియోపియాలు నిర్విరామంగా కృషి చేయాలని చెప్పారు.

ఆఫ్రికాలో జాతివివక్షణను ప్రస్తావించి, ఈ పరిస్థితి కొనసాగడానికి అనుమతిస్తే తీవ్ర సంఘర్షణలకు దారితీసి ఆఫ్రికాలోను, ప్రపంచంలోను శాంతికి విఘాతం కలుగుతుందని ఆయన హెచ్చరించారు.

వియత్నాంలో శాంతిపునరుద్ధరణకు భారత్, ఇథియోపియాలు కలసి కృషిచేయాలని కోరారు.

అంబేద్కర్‌కు గవర్నర్ జోహార్లు

హైదరాబాద్, ఏప్రిల్ 28 : స్వర్గీయ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 77వ జయంతి సందర్భంగా నేడిక్కడ జరిగిన సభలో ఆయన దేశానికి చేసిన సేవలను రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎం.చెన్నారెడ్డి ప్రభృతులు స్మరించారు.

డాక్టర్ అంబేద్కర్ పేద ప్రజలను, వెనుకబడినవారిని సమర్థించేవారని శ్రీ దేశాయ్ అన్నారు. అంబేద్కర్‌కు జోహార్లు అర్పించడమేకాక, వెనుకబడినవారిని రాజ్యాంగ పద్ధతులలోను, శాంతియుతంగాను ఉద్ధరించాలన్న ఆయన తుది కోరికను సాధ్యం చేయడానికి మనం కృషి చేయవలసి ఉన్నదన్నారు.

శాసనసభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ కనిన కలలను సాధ్యం చేసే బాధ్యత ప్రజలపై ఉన్నదనీ, అది జరుగనంతవరకు నిజమైన ప్రజాస్వామ్యం ఉండదని అన్నారు.

—:o:—

దాన్యం బియ్యం సేకరణ ధరలు

లోగడ ప్రకటించని రకాలకు నిర్ణయం : ప్రభుత్వ ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 28 : అతి సన్న బియ్యం,సన్నబియ్యం, ముతక బియ్యం, అదే విధంగా అతి సన్నధాన్యం, సన్న ధాన్యం, ముతక ధాన్యం సేకరణధరలను ఆంధ్రప్రదేశ్ బియ్యం (సేకరణ ధరలు) ఉత్తర్వు 1967 లోను, ధాన్యం (సేకరణ ధరలు) ఉత్తర్వు 1967 లోను ప్రభుత్వం ప్రకటించి ఉంది. అయితే ఆ ఉత్తర్వులలో కొన్ని రకాల బియ్యం సేకరణ ధరలు ప్రకటించటం జరుగలేదు. లోగడ సేకరణ ధరలు ప్రకటించని రకాల బియ్యం, ధాన్యసేకరణ ధరలను ఇప్పుడు ప్రకటించటం జరుగుతున్నది.

ఈ క్రింది సన్న రకాల ధాన్యం, బియ్యం సేకరణ ధరలు వరుసగా క్వింటాలు 1 కి రు. 55, రు. 86.42 గా నిర్ణయించటం జరిగింది.

ఆ రకాలని : కోయంబత్తూరు సన్నాలు, బెర్హంపూర్‌కిపిడి, సి.ఆర్.టి. 141, నాకే రావ్, బయ్యాకొండ, చిన్నబూలాలు, దాల్వా కిపిడి.

ఈ క్రింది ముతక రకాల ధాన్యం,బియ్యం సేకరణ ధరలు వరుసగా క్వింటాలు 1 కి రు. 46, రు.72.69 గా నిర్ణయించారు.

ఆ ముతక రకాలు ఇవి : పాలన్నాలు, సన్న సిందివాయులు లేక సిందివాయులు, వల్లముత్తులు, రాసులు, ముండ్లవారి వడ్లు, బుద్ధ బియ్యం, గట్టక్కుర్లు. ఈ విషయం గత సాయంకాలం ప్రభుత్వము ఒక పత్రికా ప్రకటనద్వారా తెలియజేసింది.

నవరంగ్ షోరూం ప్రారంభోత్సవం

విజయవాడ,ఏప్రిల్ 28: ఆంధ్రప్రదేశ్‌లో ప్రప్రథమంగా విజయవాడపట్టణంలో తాలా వస్త్ర మిల్లులవారి సోరూంకు ప్రారంభోత్సవం జరిగింది.

గవర్నరుపేటలో, ఆంధ్రభవ్యాంకు ప్రక్కన 'నవ్‌రంగ్' వారు 'పర్‌కండిషన్' పాకర్యంతో నిర్వహించుచున్న ఈ సోరూం ప్రారంభోత్సవానికి చాలామంది ప్రముఖులు హాజరైనారు.

'సి రూమ్' మేనేజరు శ్రీ ఎ.కె. సాగర్ స్వాగతం పలికి కుటుంబానికి కావలసిన సమస్త వస్త్రాలు ఈ సో రూములో లభ్యమవుతాయని, 3,25,000 కదుళ్లతో, 6845 మగ్గాలతో, 21,000 మందికి వృత్తి కల్పిస్తున్న తాలా వస్త్ర మిల్లులవారు 2,000 లక్షల రూపాయలు ఖరీదుచేసే 1600 లక్షల మీటర్ల వస్త్రాన్ని తయారు చేస్తున్నారని అందులో 150 లక్షల రూపాయలు ఖరీదు చేసే 160 లక్షల మీటర్ల గుడ్డను విదేశాలకు ఎగుమతిచేస్తున్నారని వివరించారు.

'నాన్‌ఫ్రీజ్, వార్నాలను అంగీకరించబోము'

స్థలనిర్ణయంపై బుండీ స్పష్టీకరణ

వాషింగ్టన్, ఏప్రిల్ 28: వియత్నాం సమస్యపై ప్రాథమిక సంభాషణలు నాంపేన్‌లో గాని లేదా వార్సాలోగాని జరపడానికి అమెరికా సుతరాము అంగీకరించబోదని విదేశాంగశాఖ ఉపమంత్రి విలియం బుండీ నేడిక్కడ స్పష్టం చేశారు.

రాజీమార్గంగా పారిస్‌లో జరుపాలన్న ప్రతిపాదనపై మీ అభిప్రాయం ఏమిటని విలేకరులు ప్రశ్నించగా సమాధానం చెప్పడానికి ఆయన నిరాకరించారు.

జెరుసలెంలో సైనిక విన్యాసాలు

జరిపితీరాలని ఇజ్రేల్ మంత్రివర్గం నిర్ణయం

టెల్‌అవీవ్, ఏప్రిల్ 28 : భద్రతామండలి తీర్మానాన్ని త్రోసిపుచ్చి జెరుసలెంలో వచ్చే గురువారమునాడు సైనిక విన్యాసాలు జరపాలన్న తన కార్యక్రమాన్ని అమలుపరచాలనే ఇజ్రేల్ మంత్రివర్గం నేడు నిర్ణయించింది.

ఈ నిర్ణయాన్ని మంత్రివర్గం ఏకగ్రీవంగా ఆమోదించినట్లు ప్రకటించబడింది.

తమకు వ్యతిరేకంగా తీర్మానంకూడా చేయడం అవసరమని భద్రతామండలి అభిప్రాయపడటం విచారకరమని మంత్రివర్గం భావించింది.

బెల్లంకొండ బ్రాంచి కాల్వపై వంతెననిర్మాణం

ప్రభుత్వం చే మంజూరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఏప్రిల్ 27 : నత్తెనపల్లి తాలూకా కుబుదాపురం, ఆంధ్రవారిపాలెం గ్రామస్థుల సౌకర్యార్థం బెల్లంకొండ బ్రాంచి కాల్వపై 8—4—447 పైబడి వద్ద వంతెన నిర్మించే ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదించింది. ఆ గ్రామస్థుల విజ్ఞప్తిని పురస్కరించుకొని ప్రభుత్వం పై నిర్ణయం తీసుకున్నది. సౌరెడ్డి పి. దబ్బ స్వ. డి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ కె. వి. నరసింహారావు శ్రీ పోకల రామారావుకు ఒక లేఖలో పై విషయం తెలియ జేశారు.

రాజ్యసభకు కొత్త సభ్యులు

68 మంది ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

రాజ్యసభకు కొత్తగా ఎన్నికయినవారు, నామినేటెడ్ సభ్యులు 68 మంది నేడు ప్రమాణస్వీకారం చేశారు.

రాజ్య సభాధ్యక్షుడు శ్రీ వి. వి. గిరి కొత్త సభ్యులకు స్వాగతం చెబుతూ, సభ్యులు అనుభవిస్తున్న సంపూర్ణ వాక్స్వాతంత్ర్యాన్ని ఒక "రైస్పెన్సు"గా భావించరాదని, సభ్యులందరూ తమ దీక్షాయుతమైన కృషి, పొందికతనంతో కూడిన ప్రసంగాల ద్వారా సభా గౌరవాన్ని, పార్లమెంటరీ సంస్థల ప్రతిష్ఠను ఇనుమడింప చేయాలని విజ్ఞప్తి చేశారు.

సభానాయకుడు, కార్మిక మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ పాత మొదట ప్రమాణ స్వీకారం చేశారు.

సభకు ఎన్నికయి, నేడు ప్రమాణ స్వీకారం చేసిన ఇతర మంత్రులలో విద్యా మంత్రి డాక్టర్ త్రిగుణసేన్, పారిశ్రామిక అభివృద్ధి శాఖ సహాయ మంత్రి శ్రీ కె. వి. రఘువీరారెడ్డి, దేశీయాంగ శాఖ ఉపమంత్రి శ్రీ కె. ఎస్. రామస్వామి, రేడియో, సమాచార శాఖ ఉపమంత్రి శ్రీమతి నందిని సతపథిలు కలరు.

35 నిముషాల సేపు జరిగిన ఈ ప్రమాణ స్వీకారోత్సవంలో సభ్యులు హిందీ, ఇంగ్లీషు, తమిళం, మరాఠీ, మలయాళం, కన్నడం, సంస్కృతం, ఒరియా, ఉర్దూ భాషలలో ప్రమాణ స్వీకారాలు చేశారు.

ప్రమాణ స్వీకారాలు జరుగుతున్న సందర్భంలో ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ రాజనారాయణ్ అభ్యంతర తీర్మానాన్ని వేదదిస్తూ, డబ్బు ఖర్చుపెట్టి, అనీతి చర్యలకు పాల్పడి ఎన్నికయిన కొందరు సభ్యుల ప్రమాణ స్వీకారం చేయడానికి అనుమతించరాదన్నారు.

అధ్యక్షుడు శ్రీ వి. వి. గిరి ఈ అభ్యంతరం ఇక్కడ లేవదీయ దగినది కాదని పేర్కొంటూ, దానిని త్రోసిపుచ్చారు. (ఈ సందర్భంలో అంతకు ముందు సభ్యుడు సభాధ్యక్షుడు శ్రీ గిరిని కలుసుకున్నట్టు తెలుస్తున్నది)

శ్రీ రాజ నారాయణ్ తన దృష్టిలో ఉన్న సభ్యుల పేర్లు చెప్పక పోయినప్పటికీ, ఉత్తర ప్రదేశ్, బీహార్‌ల నుంచి ఇండిపెండెంట్‌లుగా ఎన్నికయిన శ్రీ శిర్దారామ్ జైపురియా, శ్రీ రాజేంద్ర కుమార్ పాండ్యార్‌ల ఎన్నిక వ్యయ శాస్త్ర ప్రకారం సక్రమంగా గుర్తింపబడిందని, వారు ప్రమాణ స్వీకారం చేయడానికి అర్హులని సభాధ్యక్షుడు పేర్కొన్నారు.

ఆ వెంటనే శ్రీ రాజనారాయణ్ వాకౌట్ చేసి, సభ్యుల ప్రమాణ స్వీకారం పూర్తి అయిన తర్వాత లోపలికి వచ్చారు.

నేడు ప్రమాణ స్వీకారం చేసిన వారిలో మాజీ గవర్నర్, మాజీ కేంద్ర మంత్రి శ్రీ ఎ. పి. జైన్, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ చంద్రశేఖర్, పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ గురుముఖ్‌సింగ్ ముసాఫిర్, శ్రీయుతులు హెచ్. సి. మాథుర్, రామనివాస్ మిర్ధా, ఎ.ఎస్.పి. శర్మ, ఎం. హెచ్. సాఖ్రూల్ (కాం) ఎం. రత్నస్వామి (స్వతంత్ర) జి. మురహరి (ఎస్. ఎస్. పి) బి. కె. గయక్వాడ్ (రిపబ్లికన్) సి. అభ్యుతమేనన్ (మి.క) ఎం. ఆర్. వెంకటరామన్ (అ.క) పీతాంబర్‌దాస్ (జనసంఘం)లు కలరు.

'తిమ్మారెడ్డి వ్యాఖ్యపై దర్యాప్తు జరపాలి'

ముఖ్యమంత్రికి దళిత జాతుల మండలి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 29 : హరిజనులు గిరిజనులు రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ఇటీవలలో వర్షపు వ్యాఖ్యానాన్ని సబంగా చేశారేగో అన్నదాన్ని పరిశీలించి దీనిపై సత్వర చర్యలు తీసుకోవలసిందిగా ఆంధ్రప్రదేశ్ దళిత జాతుల మండలి ముఖ్యమంత్రిని ఒక విజ్ఞప్తిలో కోరింది. ఆ విజ్ఞప్తిలో ఇంకా ఇలా పేర్కొన్నారు.

ఈ వ్యాఖ్యలు ఆ మంత్రి ఆ పదవిలో ఉండటానికి అర్హుడా కాదా అన్నదానికి సంబంధించినవి. ఆ వ్యాఖ్యలు ఆ మంత్రిని ఒక పిచ్చివాడు అనగా పిచ్చి పట్టిన వాడు అని కోరాలని కూడా శ్రీ అర్జునమూర్తి పేర్కొన్నారు.

జీవిత భీమా సంస్థ ఉద్యోగుల వివాదం

ప్రభుత్వం జోక్యానికి మొరార్జీ నిరాకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

జీవిత భీమా సంస్థ స్వతంత్ర బద్ధమైనదని, దాని దైనందిన వ్యవహారాలలో తాను జోక్యం చేసుకోనజాలనని ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ పేర్కొంటూ, జీవితభీమా సంస్థ, దాని సిబ్బంది మధ్య వివాదంలో జోక్యం చేసుకోనడానికి నిరాకరించారు.

నేడు లోక్ సభలో శ్రీ ఉమానాథ్ అనే సభ్యుడు మాట్లాడుతూ సంప్రతింపులలో ప్రతిష్టంభన ఏర్పడకుండ జీవిత భీమా సంస్థ అధ్యక్షుడు ఏన వైఖరి మార్చుకోవాలని ఉప ప్రధాన మంత్రి సలహా ఇస్తారా ? అని ప్రశ్నించ శ్రీ మొరార్జీ ఇదివరకు సమాధానమిచ్చారు.

ఆ సంస్థ అధ్యక్షుడు ఏమి నిర్ణయిస్తే తాము దానిని బలపరచ గలమని, అధ్యక్షుని స్థైర్య నిష్క్రమణని తాను భావిస్తే, అందుకు వ్యతిరేకంగా ఎలాంటి సలహా ఇవ్వజాలనని ఉపప్రధానమంత్రి అన్నారు.

శ్రీ ఉమానాథ్‌మాట్లాడుతూ జీవితభీమా సంస్థ ఉద్యోగులు దేశమంతటా సమ్మె జరిపే ప్రయత్నాలు ప్రారంభించారని అన్నారు. జీవిత భీమా సంస్థ ఉద్యోగుల సంఘం, ముందు నిర్ణయించిన మొత్తం ప్రాతిపదికపై తమ కోర్కెలను సవరించుకుని రూపొందించినదనీ, సభ్యులు సంఘం దాని సంస్థ అధ్యక్షుడు పేర్కొంటున్నారని ఆయన అన్నారు.

శ్రీ లెన్నేటి విశ్వనాథం మాట్లాడుతూ జీవితభీమా సంస్థకు ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వ గలిగినప్పుడు, దానిని స్వతంత్ర సంస్థగా ఎందుకు పేర్కొనాలని అడిగారు.

శ్రీ దేశాయ్ సమాధానమిస్తూ, సంస్థ సక్రమంగా పనిచేయాలన్నదే ప్రభుత్వం ఆదేశాల ఇవ్వ గలదని, సంస్థ దైనందిన కార్య నిర్వహణ విషయంలో ఆదేశాలు ఇచ్చే ప్రశ్న లేదని స్పష్టం చేశారు.

ఈ సమస్యను మధ్యవర్తిత్వ సంఘానికి ఎందుకు నివేదించరాదని శ్రీ చలపతి అడిగారు. దీనిని గురించి చెప్పవలసింది తానేనని, కాబట్టి ఆ విషయం అయితేనే ఉన్నారని శ్రీ మొరార్జీ బదులు చెప్పారు.

ఇంతలో సుందర్ అర్థిక శాఖ ఉపమంత్రి శ్రీ సుబ్బారావు సోషలిస్టు శ్రీ చెంగల్రాయ నాయుడు ప్రశ్నకు బదులు చెబుతూ, ఏప్రిల్ 9వ తేదీన బెంగళూరులో అయిదుగురు జీవిత భీమా సంస్థ ఉద్యోగులు, ఆఫీసులు సమ్మెకు దిగారని తమ్మి రోజున సెలవు పెట్టిన పోరు రు సభ్యులు ఇండిపెండెంట్ రుపర్జన్ చర్యలకు పాల్పడినట్టు ఆరోపణలున్నాయి. వారిని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు.

సోషలిస్టు సభ్యుడు పూర్తి అయ్యేవరకు వీరిని సస్పెండుచేయడం జరిగిందని, ఇప్పుడు వారు బాగానున్నారు. నిజమేనయ్యారని అయన అన్నారు.

జీవితభీమా సంస్థ ఉద్యోగుల కోర్కెల విషయంలో ప్రభుత్వం ఏమి చర్య తీసుకొంటుందని ప్రశ్నించగా, ఈ వ్యవహారాన్ని పరిశీలించవలసి జీవితభీమా సంస్థ అని అయన సమాధానమిచ్చారు.

జమలాపురం ఆలయ పునరుద్ధరణ

రూ. 10 లక్షల నిధి వసూలుకు నిర్ణయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 29 : ఖమ్మం జిల్లా జమలాపురంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ఉద్ధరణకోసం 10 లక్షల రూపాయల నిధిని దేవాలయ సంఘంవారు ప్రజలనుంచి వసూలుచేయడానికి నిర్ణయించారని మంత్రి శ్రీ కీలం సిద్ధారెడ్డి పత్రికా ప్రతినిధులకు నేడు తెలియచేశారు.

వేంకటేశ్వరస్వామి దేవాలయం జమలాపురం గుట్టమీద ఎత్తుబాలెం స్టేషనుకు రెండున్నర మైళ్ల దూరంలో ఉంది. దీనికి ఏటా ఇప్పుడు ఒక లక్ష రూపాయల ఆదాయం వస్తుంది. అనేకమంది భక్తులు వచ్చి దేవుడికి మొక్కులు చెల్లిస్తున్నారు. ఏటా రెండు సందర్భాలలో జరుగుతాయి. అప్పుడు ఈనినప్పుడు ఆ పాలు చేయుటకై కైంకర్యం చేస్తారు. రైతులుకూడా తమ మొదటి పంట ధాన్యాన్ని స్వామికి కైంకర్యం చేస్తారు. కేతముల సమర్పణవల్ల ఏటా 50 వేల రూపాయల ఆదాయం ఈ క్షేత్రానికి వస్తుంది.

ఈ క్షేత్రాన్ని గురించి స్థల పురాణం ఇలా ఉంటున్నది : ఇక్కడకు వేంకటేశ్వరస్వామి రోజూ వచ్చి రాత్రిపూట అక్కడుండి కుర్ర వాళ్ళతో చెడుగుడు ఆడుతూండేవాడు. ఆయన (వేంకటేశ్వరస్వామి) వాళ్ళందరికంటే నేర్పరితనంగా ఆడేవాడు. అతని నేర్పరితనం చూచి ఆశ్చర్యపడినట్లైన గ్రామస్థులు అతనెవరో తెలుసుకోవడానికి ఒకసారి అతన్ని వెంబడించారు. ఆయన గుట్ట ఎక్కి అంతర్ధానమైనాడు. ఆయన అంతర్ధానమైనచోట ఇప్పటికీ ఆయన పాదముద్రలు కనిపిస్తాయి వెంబడించి. దానికి ప్రజలు వేంకటేశ్వరస్వామిగా ఆరాధిస్తున్నారు. స్వామి ఉత్సవాన్ని ప్రతి ఏటా రెండువేల ప్రజలు, బళ్ళు, పశువులతో వస్తుంటారు.

ఇప్పుడు ఈ క్షేత్రంలో రెండు లక్షల రూపాయలతో ఒక సత్రం కట్టడానికి తిరుమల తిరుపతి దేవస్థానంవారిని కోరడమైంది. దేవాలయం జీర్ణోద్ధరణ, సత్రం నిర్మాణ విషయాలను దేవాలయాల సంఘం అధ్యక్షులు శ్రీ బి.వి.నాథ్ సభ్యులూరాన్, సహాయ ధర్మాదాయ శాఖ డైరెక్టర్ శ్రీ వెంకటసుబ్బారావు, స్థపతితోను చర్చించారు. ప్రజలు ఈ విషయంలో పూర్తిగా సహకరిస్తారని ఆశిస్తున్నారు.

భారతప్రధాని జపాన్, ఇండోనేసియా పర్యటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి జపాన్, ఇండోనేసియాలలో అధికార పర్యటనలు జరిపే ప్రతిపాదనను గురించి ఆ ప్రభుత్వాలతో త్వరలో చర్చలు జరపడం జరుగుతుందని ఇక్కడ అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది. [illegible]

నాటు బాంబులకు గురియై సర్పంచ్ సహా ఇద్దరి మృతి

కర్నూలుజిల్లా గ్రామంలో దుర్ఘటన : ఒక స్త్రీ కూడా మరణం: ఒక వ్యక్తి అరెస్టు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

కర్నూలు, ఏప్రిల్ 29 : ఇక్కడకు 50 మైళ్ల దూరంలోగల వెలిగోడు గ్రామంలో నాటుబాంబు తమపై విసరబడిన కారణంగా ఒక సర్పంచ్, సహా అతనితో కమ్యూనిస్టు

భూమి పన్ను రద్దుకోసం రాజధానికి పెద్ద యాత్ర

జూన్ 5 జరుగగలదని కడప సభలో సర్వప్రతిపక్షనాయకులు ప్రకటన

ఏప్రిల్ 27 : ఆదనపు భూమిశిస్తు తప్ప వ్యతిరేకంగాను, భూమిశిస్తు పూర్తిగా రద్దు చేయాలనీ జూన్‌లో రాష్ట్రంలోని మూలల నుండి రాజధాని హైదరాబాద్‌కు ప్రజ్ఞాలు వెళ్లనున్నట్లు ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ యాత్ర స్వతంత్ర పార్టీ ఆధ్వర్యాన జరుగగలదని రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ గోపు అప్పన్న యిక్కడ ఒక బహిరంగ సభలో ప్రకటించారు.

భూమిశిస్తు రద్దుకోసం ఆమరణదీక్ష చేస్తే సత్యాగ్రహం కూడా ప్రారంభ మవుతుందని కూడా ఆయన అన్నారు.

భూమిశిస్తు మినహాయింపు విషయంలో అధికారులు చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నట్లు ఆయన ఆరోపించారు.

—:o:—

మంత్రి వెంకటరాజు మృతికి సంతాపం

హైదరాబాదు, ఏప్రిల్ 27 : శ్రీ మంత్రి వెంకటరాజు మృతికి శాసన మండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య సంతాపాన్ని తెలియజేస్తూ ఇలా అన్నారు:—

"ప్రియ మిత్రులు మంత్రి వెంకటరాజు గారి మృతిని గూర్చి ఇక్కడ చూచి మిత్రులు గా విచారించాను. దాదాపు మేమంతా ఒకే వయస్సు వాళ్ళం. 1920లోనే కాంగ్రెసులో ప్రవేశించి అన్ని ఘట్టాలలో కలిసి పనిచేసిన మిత్రులం. ఆయన శక్తి సామర్థ్యాలు ప్రతిభా శీలాలు ఆంధ్రులు గర్వపడ దగినవి. స్వరాజ్య సిద్ధికి, ఆంధ్రరాష్ట్ర సంపాదనకు ఆంధ్రప్రదేశ్ నిర్మాణమునకు ఆయన చేసిన సేవ అపారం. ఆంధ్రులు ఎల్లప్పుడు ఆయన మహారీతిని ఆదర్శప్రాయంగా ఉంచుకోవలసిన అద్భుత గందు. మిత్రులు వెంకట రాజగారి ఆత్మశాంతికి దైవాన్ని ప్రార్థిస్తున్నాను."

—:o:—

కొట్లాటలో ఒకని మృతి

వరంగల్ జిల్లా గ్రామంలో

వరంగల్, ఏప్రిల్ 29 : వరంగల్ జిల్లా పరకాల తాలూకా అక్కేపల్లిలో నిన్న ఉదయం ఉభయ వర్గాల మధ్య జరిగిన కొట్లాటలో ఒకరు మరణించారు. ముగ్గురికి గాయాలయినవని గత రాత్రి యిక్కడికి చేరిన అధికార వివేదిక నమోదు చేసి తెలుస్తున్నది.

భూమి సంబంధమైన వివాదం యీ కొట్లాటకు కారణంగా పేర్కొంటున్నారు. గ్రామానికి గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు జరిగింది.

మంత్రి పర్యటనలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 28: ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి మే 3 వ తేదీన కారులో నిజామాబాద్ వెడతారు. నిజామాబాద్‌లో విజయ్ టాకీసును ప్రారంభోత్సవం చేస్తారు. శ్రీమతి రాధమ్మబ్రహ్మానందరెడ్డి బాలభవన్‌కు ప్రారంభోత్సవం జరుపుతారు. ముఖ్యమంత్రి పౌరసన్మానం స్వీకరించి బాలికల పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం జరుపుతారు. తిరిగి ఆ రోజు రాత్రికి రాజధానికి చేరుకొంటారు.

ప్రణాళిక, న్యాయశాఖమంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి ఏప్రిల్ 28 వ తేదీన గుంటకల్లు వెడతారు. ఆ మరునాడు గుంటకల్లులోని సహకార మిల్లు మిల్లు సందర్శిస్తారు. ఆదోని మిల్లును కూడా చూచి, ఏప్రిల్ 30 వ తేదీన గుంటూరులో పొగాకు గ్రేడింగ్ ఆఫీసరుల అఖిలభారత శిక్షణా కేంద్రానికి ప్రారంభోత్సవం జరుపుతారు. గుంటూరు హోంగార్డు ప్రథమ వార్షికోత్సవాలకు కూడా ప్రారంభోత్సవం జరిపి మే 1 వ తేదీ ఉదయం రాజధానికి తిరిగి చేరుకొంటారు.

జనసంబంధ, శ్రామికశాఖామంత్రి శ్రీ కొండాలక్ష్మణబాపూజీ మే 1 వ తేదీన రైలులో విజయవాడ వెళ్ళి, ఆ మర్నాడు "మనోరమ" హోటలు ప్రారంభోత్సవసభకు అధ్యక్షత వహిస్తారు. ఆ రోజు మధ్యాహ్నం విమానంలో తిరిగి రాజధానికి వస్తారు.

ముఖ్యమంత్రికి నల్ల జెండాల పదర్శన

అనంతపురం జిల్లాలో అతివాద కమ్యూనిస్టులచే

అనంతపురం, ఏప్రిల్ 29 : ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, మరి ముగ్గురు రాష్ట్ర మంత్రుల రాక సందర్భంగా కదిరి పట్టణంలో కొంత మంది అతివాద కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు నల్లజెండాల ప్రదర్శన జరిపారు. ముఖ్యమంత్రికి మంత్రులకు నిప్పు పురపాలక సంఘం పౌర సన్మానం జరిపింది.

ఇటీవల మరణించిన హరిజనుని మృతి విషయమై న్యాయ విచారణ జరిపించాలని, మొహరం రోజున జరిగిన దొమ్మీలూరు కాల్పులకు సంబంధించి కూడా న్యాయ విచారణ జరపాలని ప్రదర్శకులు ముఖ్యమంత్రినికోరారు.

—:o:—

కావలి పురపాలక సంఘం

వైస్ ఛైర్మన్‌గా శ్రీ చక్కా సత్యనారాయణగుప్త ఎన్నిక

కావలి, ఏప్రిల్ 29 : స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ల సమావేశంలో శ్రీ చక్కా సత్యనారాయణ గుప్తగారు కావలి మున్సిపాలిటీకి వైస్ ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

—:o:—

మద్రాసుకు రైళ్ళ రాకలో విలంబం

ఈరోడ్ వద్ద కమ్యూనికేషన్లు దెబ్బతిన్న కారణంగా

మద్రాసు, ఏప్రిల్ 28: పెనుగాలి, భారీ వర్షం కారణంగా టెలిగ్రాఫ్, టెలిఫోన్ స్థంభాలు పడిపోయి దక్షిణరైల్వేలోని ఈరోడ్ సమీపంలో కమ్యూనికేషన్లకు అంతరాయం కలిగిన కారణంగా పశ్చిమ కోస్తానుంచి, కోయంబత్తూరునుంచి మద్రాసు సెంట్రల్ స్టేషన్‌కు రైళ్లు నేడు కొన్ని గంటలు ఆలస్యంగావచ్చినవి.

యుపిలో పేదలకు భూములు: పంచిణీతీరు

అప్పు, ఏప్రిల్ 28: ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ పరిపాలన జరిగిన కాలంలో భూములు కేటాయింపులకు సంబంధించిన పరువు తక్కువ పద్యలు కొన్ని ఇంకుకు సంబంధించినదర్యాప్తు వల్ల వెల్లడి అయినాయి. 1,25,825 ఎకరాలకు సంబంధించిన అక్రమకేటాయింపులు జరిగినవి అనే ఆరోపణలు బయటపడ్డాయి.

కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో అక్రమంగా భూముల పంచిణీలు, అక్రమణలు జరిగినవని గత అక్టోబరులో ఫిర్యాదులు రాగా సంయుక్త విధాయక్‌దళ్ మంత్రివర్గం ఒక దర్యాప్తు సంఘాన్ని ఏర్పాటు చేసింది.

రాష్ట్రంలోని 44 జిల్లాలలో ఇంతవరకు పూర్తి అయిన తొలి దర్యాప్తువల్ల మూడేళ్ళ కాంగ్రెస్ పాలనలో 1,25,825 ఎకరాలు చట్ట విరుద్ధంగా కేటాయింపు జరిగినట్లు బయటపడింది.

వీనికి సంబంధించిన కేసులలో చాలాభాగం భూముల కేటాయింపు అనేది వానిని ఉద్దేశించిన భూమిలేని పేదవారికి గాక, పెద్ద కమతాలు కలవారికే ఇవ్వడం జరిగిందట.

ప్రతిజిల్లాలోనుసబ్‌డివిజినల్ మేజిస్ట్రేట్‌లు ఈ ఫిర్యాదులను దర్యాప్తు చేశారు. వీరు పట్టుకున్న కేసుల సంఖ్య 53,838. ఇంకా 14 జిల్లాలనుంచి దర్యాప్తు నివేదికలు జూన్ నెలచివరలోగాని రావు.

ఈ దర్యాప్తువల్ల చట్టవిరుద్ధమైన కేటాయింపులు తెలియవచ్చిన సందర్భాలలో వానిని రద్దు చేయడానికిఅధికారం ఈమేజిస్ట్రేట్లుకు ఇచ్చినప్పటికీ, న్యాయశాస్త్రరీత్యా అమరించదగినప్పటికీ, పద్దతుల దృష్ట్యా, ఈ పని అంత చురుకుగా జరగడం లేదు. అయినా ఇంతవరకు 2375 కేసులకు సంబంధించి 4828 ఎకరాల కేటాయింపులను సమర్థనీయంకాదని రద్దు చేశారు. రద్దు జిల్లాలో ఈ విధమైన పద్యలు తీసుకొనడానికి చట్టపరిధ్యా మార్గం ఏలా లేదని తెలుస్తున్నది.

(యు. ఎన్. ఐ.)

—:o:—

ఢిల్లీలో మామిడిపూడి వెంకటరంగయ్యకు సన్మానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 : ఆంధ్రప్రదేశ్, మద్రాసు రాష్ట్రాలలో అధ్యాపక వృత్తిలో మకుటాయమానంగా వెలుగొంది పేరుగాంచిన ప్రొఫెసర్ మామిడిపూడి వెంకట రంగయ్యకు నేటి సాయంత్రం ఇక్కడ ఆంధ్ర విద్యా సంఘంవారు సన్మానం చేశారు.

ప్రధానంగా, రాజనీతిశాస్త్ర బోధనలోను, మొత్తంమీద విద్యారంగంలోను ప్రముఖ స్థాన సేవలు చేసినందుకు, ప్రొఫెసర్ వెంకట రంగయ్యకు యీ సంవత్సరం పద్మభూషణ బిరుదు ప్రదానం చేయబడింది.

విశ్వవిద్యాలయ విభాగాల సంఘం మాజీ అధ్యక్షుడు డాక్టర్ సి. డి. దేశ్‌ముఖు, సభకు అధ్యక్షత వహించారు.

దేశమంతటిలోను విద్యా రంగంలో ప్రశంసనీయమైన సేవలు చేసిన ప్రొఫెసర్ వెంకట రంగయ్య దేశ వ్యాపితంగా అందరి గౌరవ ప్రపత్తులను చూరగొన్నారని ఆంధ్ర విద్యా సంఘం అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖు మాట్లాడుతూ, పేర్కొన్నారు.

విద్యా రంగంలో ప్రొఫెసర్ వెంకట రంగయ్య అద్వితీయస్థానం అలంకరించారనీ, అధ్యాపక వృత్తిలో అయిన అగ్రశ్రేణికి చెందినవారనీ డాక్టర్ సి. డి. దేశ్‌ముఖ్ ప్రశంసించారు.

పార్లమెంటు సభ్యుడు, శ్రీ తెన్నేటి విశ్వనాథం కూడా మాట్లాడారు.

కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు తదితర ప్రముఖులు పలువురు ఈ సన్మాన సభకు హాజరయ్యారు.

వాషింగ్టన్, ఏప్రిల్ 27 : మార్టిన్ లూథర్‌కింగ్ హత్యకు ముందు ఆయన తల పెట్టిన "బీదప్రజల ఉద్యమాన్ని" ప్రారంభించేందుకు 100 మంది బీద ప్రజలు, వారి నాయకులు సోమవారంనాడు వాషింగ్టన్ వస్తున్నారు.

కర్నూలులో టెలిఫోను ఆపరేటర్లు

మూకా ఉమ్మడి సెలవు

హైదరాబాద్, ఏప్రిల్ 28 : కర్నూలు టెలిఫోన్ ఎక్స్‌ఛేంజిలో టెలిఫోన్ ఆపరేటర్లు వైద్య కారణంపై వారం రోజుల సెలవు పెట్టినందువలన గురువారమునాడు ఫోనులకు డైరెక్టు హాజరు అయ్యారని పిన్న ఛక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం తెలియవచ్చింది.

తమ యూనియన్ కార్యదర్శిని, మరొక ఆపరేటర్‌ను బదిలీచేసినందుకు నిరసన తెల్పి బదిలీ ఉత్తర్వులను ఉపసంహరించుకొనేట్లు అధికారులపై ఒత్తిడి తేవటానికి, ఆపరేటర్లు మూకా ఉమ్మడి సెలవు పెట్టారని తెలియజేయబడింది.

14 మంది నాన్—ఆపరేటర్ సిబ్బందితో ఎప్పటి మామూలు పద్ధతిలో నిర్వహణను జరిపించారు.

వైరుధ్యం వున్నా స్నేహం నెరపాలి"

వివిధ దేశాలకు ప్రధానిసందేశం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 28: సిద్ధాంతాలలో విభేదమున్న దేశాలైన సర్వ ప్రపంచ దేశాలమధ్య స్నేహాన్ని పెంపొందించుకొనాల్సిన అవశ్యకత వున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అఖిలభారత శాంతి సమైక్యత సాధన కాంగ్రెసుకు పంపిన సందేశంలో పేర్కొన్నారు.

ఆమె ఆ సందేశంలో యింకా యిలాఅన్నారు: "నేడుమానవాళికం తమ భవిష్యత్‌కు సంబంధించి భయ సందేహాలమధ్య బ్రతుకుతున్నారు. అయినప్పటికీ ప్రపంచంలోని అన్ని దేశాలలోను యీ భయాన్ని తొలగించి నిర్మాణాత్మక కృషి చేయాలని అనుకుంటున్నవారున్నారు.

"శాంతికి సరియైన సేవ జాతి వివక్షణకు వలస వాదానికి వ్యతిరేకంగా పని చేయడం ద్వారానే జరుగుతుంది. శాంతికి సార్థకమైన కృషి అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక బలానికి, నిరాయుధీకరణకు, పట్టుదలకు ప్రయత్నం చేసినప్పుడే జరుగుతుంది" అని ఆమె వివరించారు.

బరోడా, ఏప్రిల్ 27 : కచ్ ఆందోళన విషయమై ఆందోళన సమితి తమను సంప్రదిస్తే తాముకూడా ఆందోళనలో పాల్గొనగలమని పూరీ జగద్గురు శంకరాచార్య నేడు ప్రకటించారు.

రు. 50 కోట్లు ఋణం యిస్తే భారీగా బియ్యం సప్లయి

కేంద్రానికి రాష్ట్రప్రభుత్వం సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 29: కేంద్రం రాష్ట్రానికి నాలుగేళ్లపాటు ఏడాదికి రు. 12½ కోట్లు ఋణం యిచ్చే పక్షంలో కేంద్రం నిధికి బియ్యం సప్లయి చేయటానికి రాష్ట్ర ప్రభుత్వంతో కేంద్రం దీర్ఘకాలిక ఒప్పందం కుదుర్చుకోవచ్చునని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సూచించింది.

ఈ రు 50కోట్లు సహాయంద్వారా రాష్ట్రములో నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం పనులభించిన అవకాశాలను రాష్ట్రంపూర్తిగా వినియోగించుకోటానికి వీలవుతుంది.

కేంద్రం ఆ విధంగా ఋణం అందజేసినట్లయితే, వచ్చే సంవత్సరం రాష్ట్రం అదనముగా మరో లక్ష టన్నుల బియ్యం సప్లయి చేయగలదనీ, 1971—72 ఆఖరుకు 8 లక్షల టన్నులు సప్లయి చేసే స్థితికి రాగలదనీ తెలియచేయబడింది.

—:o:—

కొచ్చిన్ రేవులో పెర్తుల కొరతివల్ల చిక్కు

తిరువేంద్రం, ఏప్రిల్ 29: బర్మానుంచి 14 వేల టన్నులు బియ్యంలో వచ్చిన రెండు నౌకలు గత ఆరు రోజులుగా కొచ్చిన్ రేవులో లంగరు వేసివున్నాయి.

17 వేల గోధుమలతోమరి రెండు నౌకలు కూడా ఇదే కారణాన రేవుకు సమీపంగా సముద్రంలో నిలిచివున్నాయి.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు ఉ. 7_00 మ 1_50, సా 7_00. ఆంగ్లంలో వార్తలు ఉ. 6_40, 8_00 మ. 1_30, సా. 6, రా. 8_00]

బుధవారం, మే 1

హైదరాబాద్_ఎ

(405.4 మీ)

ఉ:—6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 7.15 గాత్రం 7.45 సంకీర్తనం 7.55 సూక్తి ముక్తావళి 8.30 వీణ

మ:—12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం 1.40 చిత్రసీమ

సా:—5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 ముఖ్య ప్రకటనలు 6.30 వ్యావసాయిక విషయాలు 7.15 వెలుగుబాట మొదటి తారీఖు(రూపకం)7.30 చిత్రసీమ 7.45 నాగార్జునసాగర్ దృశ్యం: ప్రసంగం 8.00 నాటిక 8.50 గానసుధ: ఎం. ఎస్. వసంత కుమారి 9.45 లలిత సంగీతం10.00గాత్రం 10.40 జనగణమన.

హైదరాబాద్_బి

(కడప:—333.3 మీ)
(విశాఖపట్నం:—322.6 మీ)
సా:—5.55 నుండి రా:—10.40 వరకు

(283 మీ)

మ:—2.00 చిత్రపుట్‌సే 2.20 సుగం సంగీత్ 2.30 వయోలిన్ 2.50 సుగంసంగీత్

రా:—7.30 ఖయాల్ 8.00 ఎం. ఎం. గోర్‌వాల్‌కర్ 8.30 సుగం సంగీత్8.45 జానపద గేయాలు 9.00 చిత్రపట్‌సే 10.00 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తి ముక్తావళి 6.50 వాద్య సంగీతం 7.45 హిందీ పాటలు.

మ:—12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం.

సా:—5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 వాద్య బృందము 6.30 మధువన్ 6.45 మార్కెట్ ధరల సమీక్ష 7.15 పంటసీమలు 7.45 ఈ నెల పాట 7.50 సుబ్బలక్ష్మి సంగీత్ 8.00 నిడూన్ ఖైట్ 8.30 చిత్రతరంగిణి 9.45 లలిత సంగీతం 10.00 వయోలిన్ 10.35 జనగణమన.

మద్రాసు_ఎ

(416.7 మీ)

ఉ:—6.00 వందేమాతరం6.45సంగీతా మృత7.30పాటల్ 8.15గాత్రం 8.45 చిత్రగానం 9.15 వయోలిన్ 9.45 వాద్య సంగీతం 10.00 గాత్రం 10.30 మధుర గీతం.

మ:12.00కార్మికులకార్యక్రమము12.30 పాతరం అండాల్ నరసింహన్ 1.00 వెణ్ణులగం 1.30 వాద్యగోష్ఠి 1.45 చిత్రగానం

సా:—5.30 సంగీత పాటలు 5.45 మెల్లిస్సై 6.30క్లారినెట్ 6.45 చిత్రగానం 7.30 వ్యవసాయదారులకు 8.00 నగరత్నమ్ తేవెనల్ కుడి తన్నీర్ ప్రసంగం 8.10 నిరామ సంగీతం 9.30వయోలిన్10.00 చిత్రగానం 10.30 గీతమాలిక11.00 జనగణమన.

* ఈ శెలవలకి మేము, దల్లని ప్రాంతమునకు వెళ్లుచున్నాము

ఓహో! ఎలా వెళ్లగల్గుచున్నాము అని అడుగుచున్నారా?

"సెంట్రల్" బ్యాంక్ వలన

* అయితే, మీరు, మీ "సెంట్రల్"లో బాదుపు చేసిన రికరింగ్ డిపాజిట్టును తీసుకొని వెళ్లుచున్నారా!

* అవును_మీకు తెలియదా! "సెంట్రల్"లో దాచుపు చేసిన సొమ్ము, వడ్డీతో యింతకి అంతై మా కలలను ఫలింపజేసినయి—

* మీ కలలుగూడ ఫలించాలి అంటే తక్షణము మీరు, మీ దగ్గరలోనున్న "సెంట్రల్"ను కలసి, వివరములు తెలుసుకోండి

* మీ ప్రయాణ తొందరలో "సెంట్రల్" ట్రావెలింగ్ చెక్కులు తీసుకోనిపోవటము మాత్రము మరచిపోకండి. సురక్షితమైన ఆ చెక్కులు "సెంట్రల్" యొక్క బ్రాంచీలలో ఎక్కడైన మార్చుకొనవచ్చును.

ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు: మహాత్మ గాంధీ రోడ్డు, ఫోర్టు_బొంబాయి_1

వి. సి. పటేల్
చైర్మన్

సి. వి. శర్మ
జీవ్ ఏజెంటు
రాజ రంగయ్యప్పారావు పేటి,
విజయవాడ

GEMINI

బెల్ వాల్వులు & ట్రాన్సిస్టర్ల

యొక్క సవరించబడిన ధరలు

భారత ప్రభుత్వమువారు విధించిన ఎక్సైజు డ్యూటీ ననుసరించి, 'బెల్' తమ వాల్వులు & ట్రాన్సిస్టర్లయొక్క చిల్లర అమ్మకపు ధరలను యీ క్రింద వివరించిన ప్రకారం వెంనే అమలుకు వచ్చునట్లు సవరించియున్నారు.







RADIO RECEIVING VALVES

Type	Price Rs. Ps.
EZ 80	7-30
EBC 81	8-00
EF 89	8-80
EL 84	8-80
ECH 81	9-00
EM 84	9-30
EBF 89	8-80
ECL 82	9-30
EBF 83	8-80
ECH 83	9-00
EL 86	9-30
EZ 81	8-00
UY 85	7-50
UBC 81	8-00
UF 89	8-80
UL 84	8-80
UCH 81	9-00
UM 84	9-30
UBF 89	9-30
UCL 82	9-30
EF 95	8-30
ECC 82	8-30
ECC 83	8-30

GERMANIUM SEMICONDUCTORS

Type	Price Rs. Ps.
OA 70	3-00
OA 72	3-00
OA 73	3-00
OA 79	2-60
OA 81	3-30
OA 85	3-70
OA 91	3-40
OA 95	3-70
AF 114	6-50
AF 115	6-10
AF 116	6-10
AF 117	5-60
AC 125	5-80
AC 126	5-80
AC 127	5-80
AC 128	6-50
AC 132	5-60
DR 25	2-50
DS 10	2-10

SILICON SEMICONDUCTORS

Type	Price Rs. Ps.
BF 115	6-50
BC 107	6-10
BY 100	9-50
BF 194	5-30
BF 195	5-30
BC 147	5-00
BC 149	5-00
BY 127	7-00

ఈ ధరల్లో ఎక్సైజు డ్యూటీ చేరియున్నది

అమ్మకపు పన్ను, అక్ట్రాయ్ మరియు యితర స్థానిక పన్నులు మాత్రం అదనము

BEL

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్

రిజిస్టర్ ఆఫీసు: జలహల్లి, బెంగుళూరు 16.

GP-BEL-106



ఎన్నో ఎండాకాలాలు సేవచేసేలా తయారు చేయబడ్డాయి

ఓరియంట్

సీలింగ్ ఫాంకా

గ్యారంటీ 2 సంవత్సరాలు

ఓరియంట్ జనరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
కలకత్తా-54

ASP/OGI-2/66

పిడి బజాజ్ & సన్స్: హైదరాబాద్ & గోవా: హిందుస్థాన్ మోటర్సు లిమిటెడ్, కెంపగౌడారోడ్, బెంగుళూర్—9. ఫోన్: 70272
ఆంధ్రప్రదేశ్ బ్రాంచీలు: తెలంగాణా 4—3—339, సుల్తాన్ బజార్, హైదరాబాదు. ఫోన్: 43458 మరియు లోపల
ఆంధ్రప్రాంతము బ్రాంచీలు: రాంగోపాలు పేటి, విజయవాడ ఫోన్: 5691.

గంటల పంచాంగం

శ్రీ కీలకనామ సం. వైశాఖ శు. తదియ : మంగళవారం

1968 సం. ఏప్రిల్ 30 మంగళవారం మంగ : తదియ: తె. 4.25, రో హి: తె. 4.38, నర్జ ం: సా. 7.37 మొదలు 9.25 వరకు.

1968 సం. మే 1 బుధవారం బుధ : చవితి : పూర్తి, మృగశిర పూర్తి, వర్జ్యం: ప. 10.54 మొ. 12.42 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన వనంబునకుం దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము ధర్మపథము లెల్లన్.
(మహాభారతము.)

శ్రీ కీలకనామ సం. వైశాఖ శు. తదియ మంగళవారం

కేంద్రం నిలవలకు బియ్యం సప్లయి

—:o:—

కేంద్ర ప్రభుత్వం దేశంలో తరుగు రాష్ట్రాలకు సప్లయి చెయ్యడానికి గాను బియ్యాన్ని నిలవహిస్తున్నది. ఈ నిల్వలకు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ దాదాపు 4 లక్షల టన్నుల దాకా బియ్యాన్ని సప్లయి చేస్తున్నది. రాష్ట్రంలో ఉన్న చిన్న, పెద్ద నీటి వనర్లను సంపూర్ణంగా వినియోగించటానికి తెస్తే, ఇంకా ఎక్కువ వంటను వండించవచ్చు. ఇంకా ఎక్కువ బియ్యాన్ని కేంద్రం నిల్వలకు సప్లయి చెయ్యవచ్చు. అయితే ఈ నీటి వనర్ల వినియోగానికి డబ్బు కావాలి. ఆంధ్రప్రదేశ్ యొక్క ఆర్థిక పరిస్థితినిబట్టి రాష్ట్రంలో అందుకు కావలసిన డబ్బును సమకూర్చుకోవడం కష్టం అవుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఒక ప్రతిపాదన చేసింది. ఆ ప్రతిపాదనయొక్క స్వరూపం ఇది.

సాలీనా 12 కోట్ల 50 లక్షల రూపాయల చొప్పున రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం ఋణ సహాయం చెయ్యాలి. అయితే దీనిమీద వడ్డీ విధించకూడదు. ఇట్లా నాలుగు సంవత్సరాలు ఈ రకం అప్పును ఇప్పించాలి. అంటే నాలుగు సంవత్సరాలమీద ఈ అప్పు 50 కోట్ల రూపాయలు అవ్వవలసి వుతుంది. ఇందుకు కేంద్రం ఆమోదిస్తే, 1968_69 లో రాష్ట్రం కేంద్రం నిల్వలకు ఒక లక్ష టన్నుల బియ్యాన్ని అదనంగా ఇస్తుంది. ఆ తర్వాత అనగా 1971_72 నాటికి 8 లక్షల టన్నుల చొప్పున ఈ నిల్వలకు బియ్యాన్ని సమకూర్చగలుగుతుంది. అంటే నాలుగు సంవత్సరాలమీదను ఈ డబ్బుతో జరిపే పనులపల్ల నాలు ఒకటికి లక్ష టన్నుల చొప్పున అదనంగా బియ్యాన్ని ఉత్పత్తి చెయ్యగల సమర్థతను సంపాదించుకొంటూ నాలుగు సంవత్సరాలు గడిచే నాటికి ఇప్పటి ఇస్తున్న 4 లక్షల టన్నుల బియ్యంగాక అదనంగా మరో నాలుగు లక్షల టన్నుల బియ్యాన్ని కేంద్రం నిల్వలకు ఆంధ్రప్రదేశ్ సమకూర్చగలుగుతుందని అర్థం.

ఇందువల్ల కేంద్రానికి విదేశీ ద్రవ్య రూపంలో చాలా కలిసి వస్తుంది. ప్రస్తుతం విదేశాలలో కొంటున్న బియ్యానికి భారత ప్రభుత్వం టన్ను ఒకటికి 1400 రూపాయల చొప్పున ధర చెల్లిస్తున్నది. ఆంధ్ర ప్రదేశ్ లో జేరంచేస్తున్న బియ్యానికి టన్ను ఒకటికి 800 రూపాయల చొప్పున మాత్రం ధర ఇస్తున్నది. ఈ విషయాలను ఇటీవల ఎత్తిచూపి లేఖల్ల సోవియట్ రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి శ్రీ వి. బి. రాజు తెలియజేశారు. ప్రస్తుతం దేశంలో సంపాదిస్తున్న వరి పంట స్వష్టాయ్ దేశంలో బియ్యం అవసరాలను లెక్కించేస్తే తరుగు 5 లక్షల టన్నుల దాకా ఉంటుందంటున్నారు. ఈ 5 లక్షల టన్నుల బియ్యాన్ని ఇతర దేశాలలో కొనాలంటే తడిసి మోపెడవుతుంది. అట్లా కంటే ఆంధ్ర ప్రదేశ్ సూచిస్తున్న విధంగా కేంద్ర ప్రభుత్వం సహాయం చేసినట్లయితే, ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే నాలుగు సంవత్సరాల వ్యవధిలో 4 లక్షల టన్నుల బియ్యం అదనంగా ఉత్పత్తి చేసి ఇవ్వగలమని రాష్ట్ర ప్రభుత్వం అంటున్నది. ఈ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వంమీద పెట్టి, ఆ ఋణ సహాయ ప్రతిపాదనను కేంద్రం అంగీకరించడంలో ఎంతో సౌలభ్యం ఉంది.

అసలు రాష్ట్రం ఏమి కేంద్రం ఏమి ఒక్క విషయాన్ని గ్రహిస్తున్నట్లు తోచదు. ఇప్పుడు బియ్యం తక్కిన ఆహారధాన్యాల వంటిది కాదు. దేశంలో ఎంత గిరాకీ ఉన్నదో ఈ సరుకు అంతర్జాతీయంగా కూడా అంత కన్నా ఎక్కువ గిరాకీ ఉంది. అసగా ఇప్పుడు బియ్యం అవసర వినిమయ వస్తువేగాక, డబ్బు వంట, విదేశీ ద్రవ్యార్జనకు అనువైన సరుకు అయిపోయింది. అంతేగాక ఆగ్నేయ ఆసియాలో బహు దేశాలలో బియ్యానికి ఇప్పుడు ఎంత గిరాకీ ఉంది. ఆ దేశాలకు అవసరమైన బియ్యాన్ని అంతా కాకపోతే కొంతవరకైనా భారత దేశం సప్లయి చెయ్యగలిగితే, అప్పుడు అందుమూలంగా ఆర్థికమైన లాభం సంగతి అట్లా ఉంచి, రాజకీయమైన లాభాలు కూడా సంప్రాప్తం కాగల పరిస్థితి ఉంది.

దేశంలో అవసరాలకు, సరుకు అందుబాటుకు ఈ బియ్యానికి సంబంధించినంతవరకు ఉన్న తేడా 5 లక్షల టన్నులే గనుక అధికోత్పత్తి ద్వారా ఈ తేడాను భర్తీ చేసుకొనడం ఎగుమతులకుగాను బియ్యం కొంత మిగులు తేలేట్లు చూచుకొనడం పెద్ద కష్టమైన విషయం కాదు. కాని ఉన్న కష్టం అంతా అంతటి అధికోత్పత్తిని సాధించడానికి తగు కార్యక్రమాలను వేసుకొనడం మీదను, అందుకు తగిన సహాయాన్ని రాష్ట్రాలకు చేకూర్చగలగడం మీదను ఆధారపడి ఉంది. ఇప్పటి కేంద్ర ప్రభుత్వం ఏమి, కొన్ని ఇతర రాష్ట్రాలేమి తగిన విధంగా వ్యవహరిస్తున్నట్లు చెప్పలేము. నాగార్జున సాగర్ విషయంలో సాగుతున్న వివాదాలను సదిజలాలను, ఆ జల వినియోగాన్ని గురించిన వివాదాలను ఇప్పటి తొక్కాణంగా ఉదహరించవచ్చును.

దీని సంగతి ఇట్లా ఉండగా ధనాభావంచేత ఆ రాష్ట్రంలో జరగవలసిన కొన్ని ముఖ్యమైన పనులు గూడా జరగడంలేదు. కొన్ని చిన్న చిన్న ప్రాజెక్టులను చేబట్టితే ఎంతో పని జరిగే వీలు ఉండగా, రాష్ట్రప్రభుత్వానికి వానిని నిర్వహించే సావకాశం లేకుండా పోతున్నది. ఇటువంటి ప్రాజెక్టులలో వంశధార ప్రాజెక్టు, సైలవరం ప్రాజెక్టు మొదలైన వానిని పేర్కొనవచ్చును. ఇవిగాక వరద నిరోధానికిగాను జరగవలసిన పనులు జరిగితే, అందువల్ల ఎంతో కలిసి వస్తుంది. వీటిని అన్నింటినీ నిర్వహించడానికి ధనం కావాలి. కేంద్రం సహాయం సంగతి చూస్తామా అది తగ్గుతున్నదే గాని పెరగడం లేదు. ఈ పరిస్థితిలో రాష్ట్రప్రభుత్వం ఈ ప్రతిపాదనను యోచించింది. ఇది నిర్మాణాత్మకమైన ప్రతిపాదన. దానిని కేంద్రం ఆమోదిస్తే పుణ్యమూ, పురుషార్థము కూడా కలిసివస్తుంది. అందువల్లనే ఈ ప్రతిపాదన విషయంలో కేంద్రం అనుకూలమైన వైఖరిని అవలంబించి వ్యవహరిస్తుందని ఆశించడం జరుగుతున్నది.

నల్గొండ జిల్లాలో 'భూ స్వాముల ఘోరాలు'

కమ్యూనిస్టు నాయకుల ఆరోపణ

ఏలూరు, ఏప్రిల్ 29: నల్గొండజిల్లాలో భూస్వాములు, పేదరైతులువ్యవసాయదారులకు మధ్య ఒకరుబుట్టు పోరాటంలో పోలీసుల అండతో భూస్వాములు సహజీతమైన ఘోరాలు చేస్తున్నారని ఆ ప్రాంతం నర్యటించి వచ్చిన శ్రీయుతులు సంపూరి (ప్రసిడెంటు ఎం. ఎల్. ఏ.) పొద్ద నరసయ్య(నల్గొండజిల్లామార్క్సిస్టు కమిటి సహాయ కార్యదర్శి) గారలు యీ లోజా ఉదయం యిక్కడలంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు కమిటి కార్యాలయంలో జరిగిన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రకటించారు.

ప్రభుత్వం కూడా యీ ఘాతుక వ్యవహారాలకు అండగా వుంటున్నదనే తాము భావిస్తున్నట్లు తెలియచేశారు. ఈ భూస్వాములలో కాంగ్రెసు జనసంఘం అనే బేధభావం కూడా లేక కొన్ని కొన్ని ప్రాంతాలలో యిద్దరు కలసి వ్యవసాయ కూలి ఉద్యమాన్ని అణగద్రొక్క ఉద్యమాన్ని కమ్యూనిస్టు కమిటీకి ఆ ప్రాంతంలో నామరూపాలులేకుండా చేయాలనే వారి ప్రధానోద్దేశం అన్నారు.

ఈ చర్యలలో భూస్వాములు సంఘటితమైన సాయుధ గూండాలతో గ్రామాలమీద దాడిచేసి పేద రైతాంగం, వ్యవసాయకార్మికుల యిండ్లు, లూటీ చేశారని పేర్కొన్నారు.

తాము బలంగా వున్న యీ ప్రాంతములో జరుగుతున్న పోరాటంలో మితవాద కమ్యూనిస్టుల ప్రమేయమే లేదని, వారు కొంతబలంగా వున్న ప్రాంతాలలో వ్యవసాయ కూలీల భూస్వాములమధ్య పోరాటమే లేదని తెలియచేశారు.

అనేక సంవత్సరాలుగా పేద రైతుల ఆక్రమణలో వున్న భూమిని తొలగించి ఆక్రమించుకోవాలని భూస్వాములు ప్రయత్నం చేస్తున్నారని వ్యవసాయ కూలీలు చేతనాం విషయం కొన్ని చోట్ల బోనస్ కొరకు కూడా ఆందోళన చేస్తున్నారని తెలియచేశారు.

తెలంగాణాలో ముఖ్యంగా నల్గొండజిల్లాలో అనేక సంవత్సరాలుగా భూస్వాములకు వ్యవసాయ కూలీలకు ఘర్షణ జరుగుతూనే వున్నా, పాయుధ బలంతో పోలీసు మద్దతులో గ్రామాలపై దాడి చేసి గృహాలు లూటీ చేయటం గత 2 సంవత్సరాలనుండే అన్నారు. ఈ సంఘటనలలో తమ పార్టీ సభ్యులు సానుభూతి పరులే విపరీతంగా నష్టపడుతున్నా వారి మీద పోలీసు అధికారులు, కేసులు బనాయిస్తున్నారని తెలియ చేశారు. ఈ విధంగా యిప్పటికి దాదాపు 2000 మందిపై కేసులు మోపబడ్డాయని తెలియచేశారు.

శ్రీ మల్సూర్‌తో సహా రామందరు హుజూర్ నగర్ తాలూకాలో ఏప్రిల్ 24, 25 తేదీలలో జరిగిన కొన్ని గ్రామాలలో పరిస్థితులను ఒక పత్రికా ప్రకటనలో వివరిస్తూ కొన్ని సందర్భాలలో తమకే దెబ్బలు, తిట్లు తినవలసిన దుర్గతి పట్టిందని కూడా పేర్కొన్నారు.

సెప్టెంబర్, చేదెళ్ల గ్రామాలలో సంఘటనలను ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఏప్రిల్ 12 వ తేదీన రంగాపురం గ్రామములో జరిగిన సంఘటనలను కూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

—:o:—

చార్లెస్టన్‌లో 5 గురు కుటుంబ సభ్యుల హత్య

చార్లెస్టన్, ఏప్రిల్ 28: థామస్ చార్లెస్ ఫుల్టర్ అనే 18 సంవత్సరాల విద్యార్థి తాను ప్రేమించిన ఒక బాలిక సోదరులు, సోదరిలను అయిదుగురిని హత్య చేశాడన్న ఆరోపణపై అతనిని నేడు పోలీసులు అరెస్టు చేశారు.

విలియంబర్గ్ అనే వ్యక్తి ఇంటి పనివంపలో తమకు తుపాకీ కాల్పులు వినిపించినవని ఇరుగు పొరుగువారు చెప్పిన 13 గంటల అనంతరం ఇల్లినాయిస్ విశ్వవిద్యాలయం తూర్పు ఆవరణలో థామస్‌నడిచి వెడుతుండగా నేడు అరెస్టు చేశారు. ఇతని జేబులో పిస్తోలు వున్నదని,అరెస్టు చేసినప్పుడు అతను ప్రతిఘటించలేదని పోలీసులు చెప్పారు.

సింహావలోకనం:

భారత-పాకిస్తాన్ సంబంధాలలో కొత్తదశ

భారత్—పాకిస్తాన్ సంబంధాల విషయంలో శ్రీమతి గాంధి ఇప్పుడు వ్యవహరిస్తున్న పద్ధతులో కొంత ఆత్మవిశ్వాసం కొరవడి కన్పిస్తూ వస్తున్నది. అందుకు కారణం ఒక రకమైన అకర్మ గేయ భావం. కచ్‌అవార్డు విషయంలో జరిగిన గందరగోళం చూస్తే ఇది బాగా వ్యక్తం అవుతుంది. కాంగ్రెస్ పార్టీలో ఎవ్వరుగాని అల్లరిచేయరని గట్టి నమ్మకం కలిగేటంత వరకు అసలు ఆ అవార్డుకు భారత ప్రభుత్వం ఆమోదాన్ని ప్రకటించలేదు. ఆ అవార్డు నేరుగా పార్టీ నాయకత్వంపై తిరుగుబాటు ప్రారంభం కావచ్చుననే పరిస్థితులు బలిసి ఉన్నందువల్ల అప్పుడు అట్లా చేయక తప్పదు అన్నారు.

పాకిస్తాన్ ఏమో మొండి బండ పద్ధతి అనుసరిస్తూ ఉన్నది. ఆ దేశం ఆ పద్ధతిని అనుసరిస్తూ ఉన్నంత వరకు భారత దేశం ఈ సంబంధాల విషయంలో ఏ విధంగాను ఉత్సాహంలో పనిచేసే వీలు కల్గదు గనుక, పరిస్థితి ఇట్లా ఉన్నంతవరకు ఇప్పుడు కన్పిస్తున్న ఈ ఆత్మవిశ్వాసం లేనితనం వల్ల నష్టమేగి ఏమీలేదు. అయితే ఇప్పుడు శ్రీ కోసిగిన్ అటు పాకిస్తాన్, ఇటు భారత దేశం వచ్చి వెళ్లిన అనంతరం ఈ పరిస్థితిలో కొంత మార్పు వచ్చినట్లు చెప్పడానికి వీలైన దాఖలాలు కన్పిస్తూనే వున్నాయి. తాష్కెంట్ అనంతరం పాకిస్తాన్‌లో శ్రీ అయూబ్‌ఖాన్ నాయకత్వాన్ని సవాలు చేయబడిన దోరణులు గోచరం అవుతూ వచ్చాయి. ఇప్పుడు ఆయన ఆ సవాళ్లను అధిగమించినట్టి సదుపాయాలేకనే తోస్తుంది. ఇందులోనే ఈ మార్పు లక్షణం గూడా నిద్రమానం అవుతోంది. అయితే ఇక్కడ శ్రీ అయూబ్‌ఖాన్ తొందరపడి పనులు చేసినా చేయవచ్చు. 1964 లో శ్రీ నెహ్రూ అస్తమించినప్పుడు ఆయన అంతా ఆలోచించి అడుగులు వేయడం అలవాటు అయినందువల్ల ఫలితం ఏమీ రేకెత్తలేదు.

పాకిస్తాన్‌లో శ్రీ కోసిగిన్ పర్యటన సందర్భంలో అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ మాట్లాడిన మాటల్లో గూడా ఈ మార్పు గోచరం అయింది. విబంధ రాజ్యాలకు చెందిన రాజకీయ పరిశీలకులు ఈ మార్పును చక్కగా గమనించారు. శ్రీ అయూబ్‌ఖాన్ ఆ ప్రసంగాలలో భారతదేశాన్ని ఆడిపోసే పద్ధతి ఎక్కడా తలఎత్తలేదు. కాశ్మీర్ విషయంలో ఏమీ జరగనందుకు వివారం వ్యక్తంచేస్తూనే శ్రీ అ. బూబ్‌ఖాన్, ఆ ప్రసంగంలో కచ్ మొదలైన కొన్ని సమస్యలను పరిష్కరించవచ్చు నన్న దృఢమైన అభిప్రాయాన్ని వ్యక్తంచేసి ఉన్నారు.

పాకిస్తాన్‌లో కొసిగిన్ పర్యటన అనంతరం వెలువడిన సమిష్టి ప్రకటనలో — స్వయం నిర్ణయాధికారం హక్కును గురించి ప్రస్తావన లేక పోవడంగూడా ఇప్పటి గమనించవలసి ఉంది. అధ్యక్షుడు అయూబ్ మాస్కోకు వెళ్లి ఉన్న రెండు సందర్భాలలో వెలువడిన సమిష్టి ప్రకటనలో ఈ హక్కు విషయం ప్రస్తావించబడి ఉంది. ఇప్పుడు ఈ సమిష్టి ప్రకటనలోనే అదిలేదు. అదే విధంగా యీ ప్రకటనలో తాష్కెంట్ ప్రస్తావన గూడా గమనించవలసిన విషయమే. 1967 సెప్టెంబర్—అక్టోబరులో ఈ ఇద్దరు నాయకులు మాటలు సాగించి ఉన్న సందర్భంలో ఈ తాష్కెంట్ ప్రస్తావనే రాలేదు.

ఈ అన్నింటి కన్నా గూడా ముఖ్యంగా చెప్పుకోవలసిన విషయం ఒకటి కన్పిస్తున్నది. కాశ్మీర్ వ్యవహారాన్ని తీసుకుని, ఉద్రేకం కాకుండ పద్ధతికి పాకిస్తాన్ దూరం అ తున్న లక్షణం ఇప్పుడు గోచరిస్తూ వుంది. దీని అర్థం ఏమిటి? భారత దేశం, పాకిస్తాన్ సంబంధాలకు సంబంధించిన పరిస్థితిలో పూర్తి మార్పు అంటూ వస్తే అప్పు యీ కాశ్మీర్ వ్యవహారంపై పరిష్కారం అంటూ ఏదీగాని సాధ్యం కాదన్న అభిప్రాయం ఏదో పాకిస్తాన్‌కు కల్గినట్లున్నది.

షేక్ అబ్దుల్లా విడుదలకు శ్రీ అయూబ్ ఖాన్ ఇస్తున్న ప్రాముఖ్యం యొక్క అర్థం ఇందులో ఇమిడి ఉంది. సరుడు మాస్కో నుంచి రాగానే ఆయన ఈ విషయం గురించి ప్రస్తావించారు. దీనినిబట్టి ఒక విధమైన పద్ధతి ఆయన ఆలోచిస్తున్నట్లు ఈ విందవలసి వస్తున్నది. కాశ్మీర్‌లో రాజ్యాంగ పద్ధతి చెల్లుతూ ఉంది. ఆ రాజ్యాంగ పద్ధతి రాజకీయ పద్ధతుల ద్వారా కాశ్మీర్ వ్యవహారానికి పరిష్కారం రూపొందేట్లు చూడాలని ఆయన ఆకాంక్ష చేస్తున్నారా అనిపిస్తుంది.

పాకిస్తాన్‌లో ప్రాదుర్భావం చెందిన ఈ కొత్త వైఖరిని గురించి శ్రీ కోసిగిన్ ప్రధానమంత్రి శ్రీమతి గాంధికి వివరించి ఉంటారు. ఇందువల్ల ఒక మార్గం అంటూ కన్పించడం ఒక్కటే ఇందుకు కారణం అయి వుండదు. పాకిస్తాన్ ఆలోచనా పద్ధతి రష్యా ఆలోచనా పద్ధతికి ఎంతో సన్నిహితంగా ఉంది. మాస్కో ఆలోచన ప్రకారం యీ కాశ్మీర్ వ్యవహారాన్ని ఆ కాశ్మీర్ ప్రజల స్వయం అభివృద్ధికి తగినట్లుగా పరిష్కరించి, అందుకు తగిన రాజకీయ సంబంధమైన ఏర్పాట్లు చేయవలసి వుంటుంది. అందువల్లనే షేక్ అబ్దుల్లాతో ఈ వ్యవహారాన్ని పరిష్కరించుకునే నిమిత్తం భారతదేశం చేస్తున్న ప్రయత్నాలలో అజ్ఞమైన ఆసక్తిని రష్యా ప్రదర్శిస్తూ వస్తున్నది. శ్రీ కోసిగిన్‌తో మంతనాల అనంతరం శ్రీమతి గాంధి కాశ్మీర్ వ్యవహారాన్ని గూర్చి చర్చించేందుకుగాను మంత్రిమండలి సభ్యులు అంతరంగిక వ్యవహారాల సంఘాన్ని సమావేశపరచి వుండటం ఛద్దుట గమనించవలసి వుంది. ఈ వారంలో షేక్ అబ్దుల్లా ఢిల్లీకి చేరుకునేందుకు తగిన పరిస్థితి కల్పనకు కూడా ఈ సమావేశం ఏ మాత్రమూ జరగవలసి వుంది.

ఇస్లామాబాద్‌లో ఎల్బ్రాగో, న్యూఢిల్లీలో గూడా సోవియట్ ఆయుధాల సప్లయి వ్యవహారం అదేవిధంగా జనకమైన విషయం అనే చెప్పవలసి వుంది. ఒకరేమో ఆయుధాలు ఇవ్వరాదంటారు. మరి ఒకరేమో ఆ ఆయుధాలు ఎక్కువ కావాలంటారు. రష్యాకు సంబంధించినంతవరకు, ఆ దేశం భారత దేశాన్ని బలపరుస్తుంది. పాకిస్తాన్‌కు కల్గించేదేమీ ఉండదు. చైనాలో భారతదేశానికి వున్న సమస్యలను పురస్కరించుకొని, రష్యా శాంతి సమర్థకం అవుతున్నది. అయితే ఇందుకు గూడా ఒక హద్దు వున్నదనే పద్ధతిలో ఇటీవల రష్యా ప్రధాని హెచ్చరించి వుండటం ఇప్పుడు గమనించక తప్పదు. భారతదేశంలో స్వస్థమైన జాతీయవాదం యొక్క అభివృద్ధికి కొంతవరకు ఆయుధాల సంపత్తి ప్రబలంగా వుండవలసిన ఆవశ్యకతను రష్యా గుర్తించినప్పటికీ, ఈ వ్యవహారం శ్రుతిమించి పోరాదన్న అభిప్రాయం గూడా రష్యావారికి వున్నట్లు వుంది.

* * *

పాకిస్తాన్‌తో సంబంధాల సాధనకు చేయవలసిన పనులను గురించిన ఆలోచనలకు ఢిల్లీలో ఏ విధమైన కొదువనాని లేదు. అయితే అందులో ఒక్కటి గూడా శ్రీ అయూబ్‌ఖాన్‌కు ఉపయోగపడి, ఆయన ప్రజల ముందు వుంచి, కాశ్మీర్‌ను కొంతవాటం పాటు అట్లా ఆపివుంచగలటు చేయగలందులకు సమర్థమైనదిగా కన్పించడం లేదు. వ్యాపారం వున్నదంటే, అది రెండు దారుల రోడ్డు వంటిది. భారతదేశం పాకిస్తాన్‌కు ఇనుపఖనిజాన్ని అమ్మాలని అందుకు బదులు పాకిస్తాన్ భారత దేశానికి ఇంధనం వాయువును ఇవ్వాలని సూచనలు వినవచ్చాయి. అమెరికావారున్నూ ప్రపంచ బ్యాంకు వారున్నూ, సింధునది పద్ధతిలోనే బ్రహ్మపుత్రను గూడా పరిష్కరించాలని గూడమైన సూచనలు చేస్తూ వచ్చిన సందర్భం వుంది. అయితే ఇటువంటి పథకాలవలన అయూబ్‌ఖాన్‌కు రాజకీయంగా కలిసివచ్చేది ఏమీ లేదు. ఈ పథకాలు ఇతర పద్ధతిలో మంచివి కావచ్చుగాని, ఇక్కడ ఇట్లా నిష్ప్రయోజకాలవుతున్నాయి.

ఫరక్కా బరాజు విషయంలో ఉభయ దేశాలకున్నూ సంతృప్తికరంగా వుండే విధంగా పరిష్కారం కుదిరే సక్తంలో కొంత పని జరగవచ్చు. కలకత్తా నగరపు 80 మైళ్ల దూరంలో ఈ బరాజు నిర్మాణం అవుతోంది. ఇది నిర్మాణం అయితే తూర్పు పాకిస్తాన్ నాశనం అయిపోతుందన్న పద్ధతిలో పాకిస్తాన్ పత్రికలు ప్రచారం చేస్తున్నాయి. ఇందుమూలంగా తూర్పు బెంగాల్ లో జిల్లాలు ఎడారులై పోగలవు అని పాకిస్తాన్ అబ్జర్వర్ అనే పత్రిక వ్రాసింది. 1965 లో తూర్పు పాకిస్తాన్ అసెంబ్లీ ఒక తీర్మానం చేసింది. ఈ బరాజి వ్యవహారం ఏమిటో చూడవలసిందని అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌ను కోరింది.

అయితే ఈ ఫరక్కా బరాజిపై ఉద్రేకాలను రెచ్చగొట్టే పద్ధతిలో రాజకీయాలు వున్నాయనీ, తూర్పు పాకిస్తానీలకు ఒక తగాదాను సృష్టించి ఖ్యాలన్ని సన్నాహం ఇందులో వున్నదని కొందరు అనుమానిస్తున్నారు. ఇట్లా అనుమానించడానికి తగిన హేతువులు గూడా కన్పిస్తున్నాయి. అందువల్లనే ఇక్కడ ఎక్కువగా నయనేత్రత్వాన్ని భారత దేశం ప్రదర్శించవలసిన అవశ్యకత వుంది. శ్రీమతి గాంధి ఇప్పటి తన ప్రజ్ఞను ప్రదర్శించి పాకిస్తాన్‌పట్ల నిర్మాణాత్మకమైన విధానాన్ని రూపొందించడానికి ప్రయత్నం చేయవలసివుంది.

(స్టేట్స్‌మన్ సౌజన్యంతో)

శ్రీ దిలీప్ ముఖర్జీ

ధానం విషయంలో శ్రీమతి గాంధి అభ్యంతరాలు కొన్ని వున్నాయి. ఆ అభ్యంతరాలను ఆమె గట్టిగా చెబుతున్నారు. ప్రతిపక్షాల వారు అందరు, ఈ విషయంలో తన వెనక వుంటారన్న అభిప్రాయంతో ఆమె ఏమన్నా ఇట్లా చేస్తున్నారా?

తజ్జమైన అవసరాన్నిబట్టి ఎట్లా నడుచుకోవాలో అట్లా నడుచుకునే పద్ధతికి రాజకీయాలలో ముఖ్యమైన స్థానం వుంది. అయితే ఇటువంటి పద్ధతిమూలంగా దీర్ఘకాలికమైన విధానవ్యూహాన్ని నిర్మించడం కుదరదు. ముఖ్యంగా పాకిస్తాన్ విషయంలో ఎంతమాత్రం కుదరదు. సందర్భోచితమైన దృష్టితో ప్రతిఒక్క ఎత్తువలన మొత్తం వ్యూహానికి కలే ప్రయోజనం ఏమిటో మదింపు చేసుకుంటూ, ముందుకు పోవలసి భారతదేశం పాకిస్తాన్‌ల మధ్య ఇంకా తేలవలసి వున్న విషయాలు తెల్పుకునేందుకు అనువైన ఆరంభమే కుదిరిరాదు.

ఈ విషయం ఇట్లా అని అర్థం చేసుకున్నప్పుడు గాని, ఎటువంటి ఒక్క చిన్న సమస్యను గురించి నిర్ణయం జరగవలసివస్తే, దానిపై పెద్ద రభస వంటిది ఎందుకు జరుగుతూ వుంటుందో అర్థం కాదు.

ఇప్పుడు భారత్— పాకిస్తాన్ సంబంధాల వ్యవహారంలో ఏమి జరిగినా, అది ఏదో నట్టుగా నట్టుగా జరుగుతోందేగాని, పట్టుతో జరగడం లేదు. ఇది నిస్పృహకు దారితీస్తున్నది. అందువల్ల ఇప్పుడు శ్రీమతి గాంధి, ఆమె సహచరులు,— ముఖ్యంగా ఐదుగురు పెద్ద మంత్రులు— పాకిస్తాన్ విషయంలో అనుసరించదగు విధానంపై ముందు ఏకాభిప్రాయాన్ని కుదుర్చుకోవలసి వుంది. మంత్రిమండలిలోనేమి, ఆ మాటకు వస్తే దేశంలోనేమి, పాకిస్తాన్ పట్ల కటిన వైఖరి అవలంబించాలనే వారు లేకపోలేదు. అటువంటి వారిని హద్దుల్లో పెట్టడానికి నాయకస్థానంలో సమిష్టి అభిప్రాయం ఏర్పడటం ఒక్కటే పద్ధతిగా కన్పిస్తున్నది. ఇందుకోసం శ్రీమతి గాంధి పని చేయవలసి వుంది. కష్టపడవలసి వుంది. ఒత్తిడి తీసుకురావలసి వుంది. ఎవరినీ రెచ్చగొడకుండా, పనులు జరగాలి అంటే జరగవు. పనులు జరగడానికి అవసరమైన కష్టాలను ఎదుర్కొనవలసే వుంటుంది.

*

ఇప్పుడు ఇక లాభముల్లాడి లాభంలేదు. పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ కోలుకున్నారు. తిరిగి సారథి స్థానంలో నిలబడ్డారు. అయితే ఆయన పడిన వ్యాధియొక్క లక్షణం కొంతవరకు ఆలోచించవలసిన విషయమే అవుతున్నది. 1962 లో శ్రీ నెహ్రూ స్థితి తో, ఇప్పుడు శ్రీ అయూబ్ స్థితిని సరి పోల్చవలసి వుంటుంది. ఏమైనా భారత దేశంలో పాకిస్తాన్‌కు వున్నవివాదాల విషయంలో దీర్ఘ వ్యవధి ప్రాతిపదికగా క్రమక్రమ పద్ధతిని పరిష్కారం చేసుకొనడానికి సిద్ధంగా వున్నట్లు శ్రీ కోసిగిన్‌కు అనిపిం ంది. ఈ వ్యవహారంలో సోవియట్ రష్యాకు కల్గిన సంతృప్తి సమిష్టి ప్రకటనలో ప్రదర్శించబడింది. ఇది కారుణ్యం కూడా ఇతరత్రా కూడా, పాకిస్తాన్ పై ఖరీలో కొంత మార్పు వచ్చినట్లు చెప్పడానికి వీలైన దాఖలాలు కన్పిస్తూనే వున్నాయి. తాష్కెంట్ అనంతరం పాకిస్తాన్‌లో శ్రీ అయూబ్‌ఖాన్ నాయకత్వాన్ని సవాలు చేయబడిన దోరణులు గోచరం అవుతూ వచ్చాయి. ఇప్పుడు ఆయన ఆ సవాళ్లను అధిగమించినట్టి సదుపాయాలేకనే తోస్తుంది. ఇందులోనే ఈ మార్పు లక్షణం గూడా నిద్రమానం అవుతోంది. అయితే ఇక్కడ శ్రీ అయూబ్‌ఖాన్ తొందరపడి పనులు చేసినా చేయవచ్చు. 1964 లో శ్రీ నెహ్రూ అస్తమించినప్పుడు ఆయన అంతా ఆలోచించి అడుగులు వేయడం అలవాటు అయినందువల్ల ఫలితం ఏమీ రేకెత్తలేదు.

ఈ అన్నింటి కన్నా గూడా ముఖ్యంగా చెప్పుకోవలసిన విషయం ఒకటి కన్పిస్తున్నది. కాశ్మీర్ వ్యవహారాన్ని తీసుకుని, ఉద్రేకం అనుకోకుండ పద్ధతికి పాకిస్తాన్ దూరం అ తున్న లక్షణం ఇప్పుడు గోచరిస్తూ వుంది. దీని అర్థం ఏమిటి? భారత దేశం, పాకిస్తాన్ సంబంధాలకు సంబంధించిన పరిస్థితిలో పూర్తి మార్పు అంటూ వస్తే అప్పు యీ కాశ్మీర్ వ్యవహారంపై పరిష్కారం అంటూ ఏదీగాని సాధ్యం కాదన్న అభిప్రాయం ఏదో పాకిస్తాన్‌కు కల్గినట్లున్నది.

షేక్ అబ్దుల్లా విడుదలకు శ్రీ అయూబ్ ఖాన్ ఇస్తున్న ప్రాముఖ్యం యొక్క అర్థం ఇందులో ఇమిడి ఉంది. సరుడు మాస్కో నుంచి రాగానే ఆయన ఈ విషయం గురించి ప్రస్తావించారు. దీనినిబట్టి ఒక విధమైన పద్ధతి ఆయన ఆలోచిస్తున్నట్లు ఈ విందవలసి వస్తున్నది. కాశ్మీర్‌లో రాజ్యాంగ పద్ధతి చెల్లుతూ ఉంది. ఆ రాజ్యాంగ పద్ధతి రాజకీయ పద్ధతుల ద్వారా కాశ్మీర్ వ్యవహారానికి పరిష్కారం రూపొందేట్లు చూడాలని ఆయన ఆకాంక్ష చేస్తున్నారా అనిపిస్తుంది.

పాకిస్తాన్‌లో ప్రాదుర్భావం చెందిన ఈ కొత్త వైఖరిని గురించి శ్రీ కోసిగిన్ ప్రధానమంత్రి శ్రీమతి గాంధికి వివరించి ఉంటారు. ఇందువల్ల ఒక మార్గం అంటూ కన్పించడం ఒక్కటే ఇందుకు కారణం అయి వుండదు. పాకిస్తాన్ ఆలోచనా పద్ధతి రష్యా ఆలోచనా పద్ధతికి ఎంతో సన్నిహితంగా ఉంది. మాస్కో ఆలోచన ప్రకారం యీ కాశ్మీర్ వ్యవహారాన్ని ఆ కాశ్మీర్ ప్రజల స్వయం అభివృద్ధికి తగినట్లుగా పరిష్కరించి, అందుకు తగిన రాజకీయ సంబంధమైన ఏర్పాట్లు చేయవలసి వుంటుంది. అందువల్లనే షేక్ అబ్దుల్లాతో ఈ వ్యవహారాన్ని పరిష్కరించుకునే నిమిత్తం భారతదేశం చేస్తున్న ప్రయత్నాలలో అజ్ఞమైన ఆసక్తిని రష్యా ప్రదర్శిస్తూ వస్తున్నది. శ్రీ కోసిగిన్‌తో మంతనాల అనంతరం శ్రీమతి గాంధి కాశ్మీర్ వ్యవహారాన్ని గూర్చి చర్చించేందుకుగాను మంత్రిమండలి సభ్యులు అంతరంగిక

పంటల భీమా పథకానికి ముప్పు

ఖర్చులో సగం రాష్ట్రాలు భరించని పక్షం: 68-ప్రణాళికలో చేర్చాలని ఆంధ్రసూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

పంటల భీమా పథకాన్ని అమలు చేయడంలో ఆర్థిక, పరిపాలనా నిర్వహణ బాధ్యతలను పరిశీలించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు నిరాకరించినందువల్ల. యీ పథకం అమలు చేయాలనే కేంద్ర ఆహార వ్యవసాయశాఖ చేసిన ప్రతిపాదన చిక్కుల్లో పడింది.

ఈ పథకం అమలుకయ్యే ఖర్చునంతా పూర్తిగా కాకపోయినప్పటికీ, ఎక్కువ భాగాన్ని కేంద్రం భరించాలనీ రాష్ట్రాలు కోరుతున్నాయి. అందువల్ల, ఈ పథకాన్ని కేంద్ర ఆర్థిక శాఖకు పంపించారు.

ఈ పథకం ఇతర రాష్ట్రాలలో జయప్రదం అవుతుందో లేదో చూడాలని, ఉత్తర ప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఒరిస్సాలంటే కొన్ని రాష్ట్రాలు భావిస్తున్నాయి.

ఈ పథకాన్ని అన్ని రాష్ట్రాలలోను ముందుగా పైలట్ పథకం ప్రాతిపదికపై అమలుచేయాలని కేంద్ర ఆహారశాఖ సూచించింది. ఈ పథకం ప్రారంభ దశలో అయ్యే నిర్వహణ ఖర్చులను కేంద్రం భరిస్తుందని, ఆ తర్వాత అయ్యే ఖర్చులను రాష్ట్రాలే భరించాలనీకూడా సూచించారు.

భీమా కేంద్రప్రభుత్వ నిర్ణయం గనుక న్యాయశాఖతో కలసి పంటలభీమా బిల్లు ముసాయిదాను ఒకదానిని ఆహారశాఖ రూపొందించింది. దీనిని పార్లమెంటులో ప్రవేశపెడతారు.

కేంద్ర ఆహారశాఖ ప్రతిపాదనపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విధంగా తెలియచేసింది.

ఈ పథకాన్ని 1968—69 వార్షిక ప్రణాళికలో కేంద్రం అనుబంధించే పథకంగా చేర్చాలి. ఈ పథకం అమలుకు అయ్యే ఖర్చు మాటికి సగం శాతాన్ని రాష్ట్రాలకు కేంద్రం సహాయంగా ఇవ్వాలి.

బిల్లులోని కొన్ని పదాలలో మార్పులను కూడా రాష్ట్రప్రభుత్వము సూచించింది. సాంకేతికమైన కొన్ని ప్రశ్నలనుకూడా రాష్ట్ర ప్రభుత్వము అడిగింది.

ఈ పథకంపై యింత సందిగ్ధత నెలకొని రాష్ట్రాలనుంచి, నాలుగు కేంద్ర పాలిత ప్రాంతాలనుంచి జవాబులు వచ్చాయి. ఒక్క త్రిపుర మినహా, ఎవ్వరూ ప్రస్తుత రూపంలో దీనిని అమోదించలేదు.

పైలట్ దశలోనేకాక, పథకం అమలు కయ్యే ఖర్చులనుపూర్తిగా కేంద్రం గ్రాంటుగా యివ్వాలని రాజస్థాన్, మైసూరు ప్రభుత్వాలు కోరాయి.

ఈ పథకాన్ని తాము అమలు చేయలేదనీ, దీనివల్ల విప్లవాలు అదుపు చేయాలనీ, బీమా సంస్థను అనుబంధంగా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలనీ, పథకం అమలులో కలిగే నష్టాన్ని పూర్తిగా కేంద్రమే భరించాలనీ గుజరాత్ ప్రభుత్వం సూచించింది.

ప్రకృతి సిద్ధంగా వచ్చే చిక్కులవల్ల కలిగే నష్టం నష్టాలనుంచి రైతులకు రక్షణ కల్పించడం యీ పథకం ఉద్దేశ్యం.

దీనికి సంబంధించిన బిల్లును పార్లమెంటు ప్రస్తుత సమావేశంలోనే ప్రవేశపెట్టవలసి వుంది. కాని యీ పథకం అమలును సంబంధించినట్టిన చిక్కుల దృష్ట్యా దీనిని పార్లమెంటులో ప్రతిపాదించడం కొంత ఆలస్యం కావచ్చు.

—:o:—

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 : భారతీయ భాషల ద్వారా శాస్త్రసిద్ధాంతాన్ని ప్రచారంలోనికి తెచ్చే నిమిత్తం కృషిచేసేందుకు, దేశంలోని 'సైన్సు సచిత్ర పత్రికల' సంపాదకులు ఒక సంఘంగా ఏర్పడాలని నిర్ణయించుకున్నారు.

కుమ్మరి పరిశ్రమ ఆధునీకరణ

కృష్ణాజిల్లా శాలివాహన సంఘ విజ్ఞప్తి

విజయవాడ, ఏప్రిల్ 28 : కుమ్మరి పరిశ్రమను యాంత్రికపరిజ్ఞానంతో ఆధునీకరించేసి, సహకార సంఘాలు, పరిశ్రమ సంఘాలు నడపాలనీ, సరియైన శిక్షణనిచ్చి కుమ్మరి పనిని చక్కదిద్దాలనీ కోరుతూ ఈ రోజు ఏలూరులో జరిగిన కృష్ణాజిల్లా శాలివాహన సంఘం మహాసభ తీర్మానించింది.

కుమ్మరి పనిపరికరాలను మెరుగుపరచడానికి కుమ్మరి చెరువులు, రెక్క పరిశ్రమలకు నడిపినట్లే చెలువలి ఆ గ్రామస్థులకు తేలాలంటే శాశ్వతమైనదని మరో తీర్మానంలో కోరారు. అమలాపురం మెట్టుల నిర్మించడం, అమలు కాల్వలకు కావలసిన కట్టలు కొనుటకు గ్రాంట్ల ద్వారా, అప్పుల ద్వారా ప్రభుత్వం అర్థిక సాయం చేయాలనికూడా తీర్మానించారు.

కుమ్మరులను వెనుకబడిన జాతుల జాబితా నుంచి తీసివేసి వారికి విద్య ఎనకి సౌకర్యాలు కల్పించాలని కోరుతూ మరో తీర్మానం చేశారు.

వెనుకబడిన జాతుల పరిశీలన కొరకు ప్రభుత్వము నియమించిన ప్రత్యేక పరిశీలన కమిటీ ముందు, ఈ వృత్తిదారుల స్థితిగతులను వివరించడానికికూడా ఈ మహాసభలో నిర్ణయించబడింది.

పిలిం చేంబర్ భవనములో రిటైరైన రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ ఎం. దాంగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ జిల్లా మహాసభకు ఒక్క కృష్ణాజిల్లానుండే కాక పశ్చిమ గోదావరి, గుంటూరుజిల్లాలనుండికూడా ప్రతినిధులు హాజరైనారు. ఈ నాడు మహాసభకు సుమారు 600 మందికిపైగా ప్రతినిధులు విచ్చేశారు.

విజయవాడ కోఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్ ప్రత్యేకాధికారి శ్రీ ఎ. కామేశ్వరరావు ఈ మహాసభను ప్రారంభిస్తూ, అనాదిగా వస్తున్న ఈ వృత్తిదర్శకు వెనుకబడ్డ జాతుల జాబితాలో చేర్చకపోవటం శోచనీయమన్నారు.

కృష్ణాజిల్లా సంఘ అధ్యక్షులు విజయవాడ టౌనుకు కౌన్సిలు అధ్యక్షులు శ్రీ గుమ్మెడ దుంపిరాస్వామి స్వాగతం చెప్పినదీపకుసుపర్పించారు.

ఆంధ్రప్రదేశ్ శాలివాహన సంఘ అధ్యక్షులు ఒరు, శాలివాహన మాసపత్రిక సంపాదకులు డా. జి.ఎ. శేషయ్య శ్రీయుతులు పాలకొలను సోమేశ్వరరావు, జి. సీతారామయ్య, ఎం. సుబ్బయ్య, పెనుగొండ సూర్యనారాయణ, వై. కోటేశ్వరరావు మొదలగువారలు ప్రసంగించిన తర్వాత శ్రీ వి. రామలింగం వందనసమర్పణచేశారు.

మత కలహాల నివారణ గోష్ఠిలో గందరగోళం

కాంగ్రెస్, కమ్యూనిస్టు సభ్యుల మధ్య వాగ్వివాదం: వామపక్షాలపై సంక్లా విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:

మతకలహాల నివారణ మార్గాలు అన్వేషించడానికి ఇక్కడి జరుగుతున్న పార్లమెంటు సభ్యుల గోష్ఠిలో నేడు గందరగోళస్థితి ఏర్పడింది. సభ్యులమధ్య తీవ్ర ధోరణిలో వాగ్వివాదం జరిగింది.

(శ్రీ ఎస్. ఫరూకీ (కమ్యూనిస్టు) మాట్లాడుతూ, ఈ గోష్ఠి దేశీయాంగశాఖ సహాయ మంత్రి శ్రీ వి. సి. శుక్ల కాంగ్రెస్ పార్టీ పదికిగా హామీలనీ అలోచించడంలో సమావేశంలో సభ్యుల మధ్య వాగ్వివాదం చెలరేగింది.

కాంగ్రెసు సభ్యులు, అలాగే పార్టీల సభ్యులు మధ్య సవాళ్ళు, ప్రతిసవాళ్ళు కొంతసేపు జరిగిన తర్వాత గందరగోళం నిండు నుణిగింది.

మంత్రి శుక్లాను, కాంగ్రెసు సభ్యులు చంద్రశేఖర్, మోహన్‌ధారియా, శశిభూషణ్ ప్రభృతులు గట్టిగా సమర్థించగా ప్రేక్షకులలోపున్న పెక్కుమంది లేచి శ్రీ శుక్లాకి సమర్థించారు.

వాద ప్రతివాదాలు సుమారు అరగంట సేపు జరిగాయి. శ్రీ ఫరూకీ తన మాట మీద గట్టిగా నిలబడి, మంత్రి శ్రీ శుక్ల ప్రభుత్వ నేరపరిశోధనశాఖాధికారివలె మాట్లాడారని, మతతత్వ పార్టీలపై కంటే కమ్యూనిస్టులపైనే కోపం ప్రకటించారని అన్నారు.

ఈ వ్యాఖ్య విన్న వెంటనే చంద్రశేఖర్, మోహన్‌ధారియా: మరి కొందరు కాంగ్రెస్ సభ్యులు లేచి నిరసన తెలుపుతూ ఫరూకీ, మంత్రులక్లాపై వ్యక్తిగత విమర్శలు చేయడం అనుచితమని ఖండించారు. (ఆ సమయంలో మంత్రి శ్రీ శుక్ల సభలో లేరు. ఆయన తన ప్రసంగంపూర్తి కాగానే వెళ్ళి పోయారు.)

ఫరూకీ, శుక్లతోపాటు కేటీ గోష్ఠిలో విదేశ వ్యవహారాల సహాయమంత్రి బి. ఆర్. భగత్, చంద్రశేఖర్, బషీర్ అహమ్మద్, అశ్వినీరాయ్, బేగంఆనీస్‌కిద్వాయ్ ప్రభృతులు ప్రసంగించారు.

వివాదానికి కారణమైన తన ప్రసంగంలో శ్రీ శుక్ల ఇలా అన్నారు: "మత కలహాలు జరుగడానికి కాంగ్రెసేతర పార్టీలే కారణం. కాంగ్రెసును అధికారంనుంచి తొలగించడానికి ఈ పార్టీ లన్నీ ఏకమైనాయి.

"అభ్యుదయ పార్టీలుగా పేర్కొనబడుతున్న కమ్యూనిస్టు, ఎస్. ఎస్. పి. వంటి పార్టీలు కూడా, కాంగ్రెసుకు వ్యతిరేకంగా జనసంఘం, ఆర్. ఎస్. ఎస్. వంటి మత తత్వ పార్టీలతో చేతులు కలిపి దేశానికి తీరని అన్యాయం చేశాయి. ఈ అభ్యుదయ పార్టీలు అభివృద్ధి నిరోధక విధానాలు అనుసరిస్తున్నాయి.

"మతతత్వపార్టీలకు చెందినవారు మంత్రులుగావున్న రాష్ట్రాలలో మతతత్వాన్ని ఎదుర్కొనడం ఎంతోకష్టం. ఈ మంత్రుల వల్ల మతతత్వ నిర్మూలన విషయంలో పరిపాలనా యంత్రాంగం అధికార విహీనం అవుతుంది. అలాంటి ఎరిస్థితిలో మైనారిటీ వర్గాలవారు తమకు రక్షణ లేదని భావిస్తారు. అప్పుడు ఆత్మరక్షణ కోసం ఆయుధ సేకరణ వంటి చర్యలకు దిగుతారు.

"మతతత్వ ప్రచారంలో పత్రికల పాత్ర ఏ విధంగా వుంటున్నప్పటికీ ఈ జాడ్యాన్ని నిర్మూలించి వేయాలని ప్రభుత్వం కృతనిశ్చయం కావాలి. తన రాజకీయ స్థానాలకు నష్టం పోయినా సరే ప్రభుత్వం మాత్రం ఈ మతతత్వాన్ని నిర్మూలించేందుకు వెనుకాడదు."

విదేశ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ తన ప్రసంగంలో ఇలా చెప్పారు:

"గత ఇరవై ఏళ్ళలోను మన దేశంలో సోషలిజం తగినంతగా పురోగమించని ఫలితంగానే మతతత్వం అనే విషయం వ్యాపించింది. మరొక ప్రక్క పెట్టుబడిదారీ విధానం క్షీణతరంగా అభివృద్ధి చెందుతున్నది.

గ్రామాలలోనూ, పట్టణాలలోను ఈ పెట్టుబడిదారి విధానానికి గురి అవుతున్నవారు, మతతత్వ పాసిస్టు శక్తులవల్ల కూడా దెబ్బతింటున్నారు.

"గ్రామీణ ప్రాంతాలలో భూస్వాముల ప్రాబల్యం, పట్టణ ప్రాంతాలలో సెట్టుబడి దారుల ప్రాబల్యం పెరుగుతుండగా నాయకత్వం స్వప్రయోజన సరుల గుత్తాధిపత్యం క్రింద మారిపోయింది.

"మతతత్వ సమస్యను ఎదుర్కొనాలంటే దీన్ని సాంఘిక—ఆర్థిక దృక్కోణం నుంచి పరిశీలించాలి."

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఫరూకీ ప్రసంగిస్తూ ఇద్దరు మంత్రులు శ్రీ శుక్లా, శ్రీ భగత్ ప్రసంగాలు పరస్పర విరుద్ధంగా ఉన్నవని మతకలహాలకు బాధ్యత యావత్తు కాంగ్రెసేతర పార్టీలపై శ్రీ శుక్లా నెట్టివేయగా, రాజకీయరంగంలో పెట్టుబడిదారి విధానం పెరగడమే కారణమని శ్రీ భగత్ చెప్పారని అన్నారు.

మత తత్వ సమస్యను మతాతీతమైన, ప్రజాస్వామ్య పార్టీలు సమైక్యంగా ఆలోచించాలని, ఈ పార్టీలు బలే పదిలమైన మత తత్వాన్ని ఎదిరించాలని మూలస్థంభాలా లేక నాగరికతా ఏది నిలబడాలన్నదే నేటి ప్రధాన సమస్య అని ఆయన అన్నారు.

స్వాతంత్ర్యానంతరం గడచిన 20 ఏళ్ళలోను ఈ మత తత్వ సమస్యను నిర్మూలించేందుకు, మరింత బలం చేకూర్చేందుకు, కొత్త తరంలో ప్రజాస్వామ్య, శాస్త్రీయ ఆధునిక దృక్పథం అలవరిచేలాగా విద్యావిధానాన్ని రూపొందించాలని ఫరూకీ సూచించారు.

ఏ ప్రాంతంలో మతకలహాలు జరిగితే ఆ ప్రాంతంలోని జిల్లా ప్రధాన అధికారులను తప్పించాలని అప్పుడైనా వారు అప్రమత్తంగా ఉండడానికి ప్రయత్నిస్తారని ఆయన చెప్పారు.

శ్రీ శుక్లాను సమర్థించిన శ్రీ భగత్‌కిని మొదట ఖండించిన కాంగ్రెస్ సభ్యులు శ్రీ చంద్రశేఖర్, శ్రీ మోహన్‌ధారియాలు ఆ తర్వాత తమ ప్రసంగాలలో గత 20 ఏళ్ళలోను దేశంలో మత కల్లోలం పెచ్చరిల్లడానికి కాంగ్రెసుపార్టీదే ప్రధాన బాధ్యత మోయవలసి వస్తుందని అన్నారు. కాంగ్రెసుపార్టీలోని మతతత్వవాదులున్నారని అన్నారు.

కేంద్ర విద్యామంత్రి డాక్టర్ త్రిగుణసేన్ మాట్లాడుతూ కులమత ప్రాతిపదికపై ఎన్నికలలో పోటీచేయడాన్ని నిషేధిస్తూ చట్టం తేవాలని సూచించారు.

పాకిస్తాన్ హైకమీషనర్‌తో అబ్దుల్లా చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 : షేక్ అబ్దుల్లా నేడిక్కడ పాకిస్తాన్ హైకమీషనర్ శ్రీ అర్జత్‌హుస్సేన్‌తో సరగంటసేపు సంప్రదింపులు జరిపారు. శ్రీ హుస్సేన్ పాకిస్తాన్ విదేశాంగమంత్రిగా నియమితులయ్యారు.

రాష్ట్రపతిభవన్‌కు, ప్రధానమంత్రి, దేశీయాంగమంత్రిభవన్‌లకుకూడా షేక్ అబ్దుల్లా వెళ్ళారు. ఏ అక్కడ ఆయన ఎవరినీ కలుసుకోలేకపోయారని అబ్దుల్లా సన్నిహితవర్గాల వారు చెప్పారు.

రాష్ట్రపతిభవన్‌లో ప్రేక్షకుల రిజిస్టర్‌లో సంతకంచేసి, అబ్దుల్లా బయటకు వచ్చి వేశారు. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ భవనం వద్ద కొన్ని నిముషాలసేపు ఉన్నారు.

అయితే ఆయన ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్‌ని కలుసుకుని, అయిదు నిముషాలపాటు సంప్రదింపులు జరపగలిగారు.

శ్రీ హుస్సేన్‌తో షేక్ అబ్దుల్లా సంప్రదింపులు జరిపిన చర్చలపై రాజకీయవర్గాల వారు వూహాగానాలు చేస్తున్నారు. పాకిస్తాన్ హైకమీషనరుతో అబ్దుల్లా ఏమిమాట్లాడారో అబ్దుల్లాగాని, ఆయన సన్నిహితులు గాని వెల్లడి చేయలేదు.

శ్రీ హుస్సేన్ పాకిస్తాన్‌కు బయలుదేరి వెళ్ళేముందు మరోమారు ఆయనను అబ్దుల్లా కలుసుకుంటారు.

మధ్యప్రదేశ్‌లో జనసంఘ్ మంత్రుల రాజీనామా

తిరిగి ముఖ్యమంత్రికి సంపాలని సమన్వయ సంఘం నిర్ణయం

భోపాల్, ఏప్రిల్ 28: మధ్యప్రదేశ్ మంత్రివర్గంలోని ఏడుగురు జనసంఘ్ మంత్రుల రాజీనామాలను ముఖ్యమంత్రి శ్రీ గోవిందనారాయణ్‌సింగ్‌కే తిరిగి సంపాదని సంయుక్త విధాయకదళ్ సమన్వయ సంఘం నేడు నిర్ణయించింది.

కడ సమ్యాగ్రహంలో పాల్గొనేందుకు జనసంఘ్ మంత్రుల రాజీనామాలను సమర్పించినా వీటిపై ముఖ్యమంత్రి నిర్ణయం ఏమీ తెలుసుకోకుండా, వాటిని దళ్ నాయకులు రాజమాత విజయరాజేసింధియారు నిర్ణ పంపారు.

జనసంఘ్ మంత్రుల రాజీనామాలను వారు ముఖ్యమంత్రిని గుర్తించి, పరిపాలనను గురించి బహిరంగంగా చేసిన విమర్శపైన సమన్వయ సంఘంలో చర్చలు జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్యమంత్రి హాజరు కాలేదు.

ఈ సమావేశం అనంతరం రాజమాత పత్రికల వారితో మాట్లాడుతూ, రాజీనామా గురించి నిర్ణయించేది సమన్వయ సంఘం కాదనీ ఈ విషయాన్ని ముఖ్యమంత్రియే చూసుకోవాలనీ అన్నారు.

ముఖ్యమంత్రి నిన్న హోలెనా వెళ్ళారు. తిరిగి మే 1 న వస్తారు. ముఖ్యమంత్రి లేకుండా యీ సమస్యను చర్చించడం సాధ్యం కాదని రాజమాత అన్నారు. అయితే, యీ సమన్వయ సంఘ సమావేశానికి తాము హాజరు కాలేమని ముఖ్యమంత్రి దళ్ నాయకులకి ఒక ఉత్తరం వ్రాశారు.

మంత్రివర్గంలో విభేదాలు

కొందరు ఉన్నత అధికారుల బదిలీపైన ప్రమోషన్‌లపైన జనసంఘ్ మంత్రులు వ్యక్తం చేసిన అసంతృప్తిని గురించి సమన్వయ సంఘం చర్చించిందని తెలిసింది. ఈ విషయంలో ముఖ్యమంత్రితో మాట్లాడి విభేదాలను రూపుమాపవలసినదిగా రాజమాతను కోరుతూ ఒక తీర్మానం చేశారు.

టిటో మాస్కో రాక

మాస్కో, ఏప్రిల్ 28 : యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటో ఇరాన్‌నుంచి విమానంలో నేడిక్కడకు వచ్చారు.

మాస్కో విమానాశ్రయంలో టిటోకు, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నేవ్, అధ్యక్షుడు నికోలయ్ పాడ్‌గోర్నీలు స్వాగతం చెప్పారు.

నదీజలాల వివాదంపై మైసూరు వైఖరిలో మార్పు

కేంద్రానికి లీగల్ నోటీసు పంపడంలేదని వెల్లడి: మళ్లీ ముఖ్యమంత్రుల సమావేశం

బెంగుళూరు, ఏప్రిల్ 28:కృష్ణా, గోదావరి నదీజలాల వివాదాన్ని పరిష్కర్తృత్వానికి నివేదించాలని కోరుతూ కేంద్రానికి లీగల్ నోటీసు యివ్వాలని యిది వరలో భావించాము. కాని యిప్పుడీ నోటీసు యివ్వవలసిన అవసరం వుందని పొనమన్నని మైసూరు పబ్లిక్‌వర్క్సు శాఖామంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ నేడిక్కడికి ఢిల్లీనుంచి తిరిగివచ్చిన అనంతరం పత్రికల వారితో మాట్లాడుతూ చెప్పారు.

ఈ నదీజలాల వివాదంపై కేంద్ర ప్రభుత్వం తాజా విధానాన్ని వివరిస్తూ ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్పకు ప్రధాని లేఖ వ్రాశారనీ, యీ లేఖ అందిన వెంటనే తాము ఢిల్లీ వెళ్ళామనీ శ్రీ పాటిల్ చెప్పారు.

ఈ వివాదం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కాకపోతే దీనిని పరిష్కర్తృత్వానికి నివేదించాలని కేంద్రం భావిస్తోందని ప్రధాని లేఖలోనున్నట్లు తమ ఢిల్లీ పర్యటన వల్లనే దృఢపడుతోందనీ అన్నారు. ఈదశలో ఎలాంటి నోటీసును, జారీచేసే అవసరం లేదన్నారు.

ఈ వివాదాన్ని పరిష్కర్తృత్వానికి నివేదించేముందు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మైసూరు ముఖ్యమంత్రుల సమావేశాన్ని మరో మారు ప్రధానమంత్రి ఏర్పాటు చేయవచ్చునని కూడా శ్రీ పాటిల్ తెలిపారు.

విజయవాడలో రెండు హత్యలు

విజయవాడ, ఏప్రిల్ 28 : గత రెండు రోజులలో విజయవాడపట్టణంలో రెండు హత్యలు జరిగాయి. ఈ రెండుహత్యలు కుటుంబ కలహాలవల్లనే జరిగినట్లు చెప్పబడుతోంది.

నిండి సేటులో 30 సంవత్సరాల వ్యక్తి షేక్ ఖాసీం నిన్నరాత్రి సుమారు 10.15 గంటలకు గాలిలో ఆయన అనుచరులు పాడినదని, ఖాసీం బలమైన గాయాలు తగిలి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చబడ్డారని ఈ మధ్యాహ్నం 1.15 నిముషాలకు ఖాసీం మరణించారని పోలీసు అధికారులు రికార్డుచేశారు. ఖాసీం గొడవలకు అడ్డుకు రాగుతూ చేయిమాత్ర పొగొట్టుకున్నట్లు చెప్పబడుతోంది.

మహాంపురంలో 26వ తేది అర్ధరాత్రి 1.30 గంటలకు శ్రీమతి ఫజల్ ఉన్నీసాను గొడవలు పడినదని, దాని ఫలితంగా బలమైన గాయాలతో శ్రీమతి ఉన్నీసా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చబడ్డారని నిన్న అదయం తెల్లవారుజామున 4.10 గంటలకు ఆమె మరణించినట్లు పోలీసు అధికారులు రికార్డు చేశారు. గొడవకు శ్రీమతి ఫజల్ ఉన్నీసాను మామగారు అల్లారని చెప్పబడుతోంది.

MAHASAGAR
REGD. T. M. No. 231238
AND
POWERFUL
Water
PUMPS
Fetches water up to 65 meters (200 feets)

పొలాలకు తోటలకు ఫ్యాక్టరీలకు

POWERFUL
DEEP WELL
ELECTRICALLY DRIVEN

సఫిలీ ట్రేడ్ మార్కుం చూసుకునండు తగులుకొనవద్ద
తయారుచేయువారు :
ది ఛారోటర్ ఐరన్ ఫ్యాక్టరీ
ఆఫీస్ : మహాత్మా గాంధీ రోడ్, ఆనంద్ (గుజరాత్)
ఫ్యాక్టరీ: విద్యా నగర్ రోడ్ ఆనంద్ (గుజరాత్)
తంతి: MAHASAGAR ఫోన్: Vidyanagar 41
సోల్ యేజంట్లు
మెసర్స్ జగదీశ్ ఇంజనీరింగ్ & సేల్స్ కార్పొరేషన్
మహాత్మా గాంధీ రోడ్. ఆనంద్ (గుజరాత్)
RPC

డబ్బును కాలమును ఆదాచేసుకోండి— కట్టడపు పనుల వద్ద తయబి మూకుళ్లను ఉపయోగించండి

తయబి మూకుళ్లు, చెవులుగల మూకుళ్లు 22 నుండి 26 గాజ్ సి.ఆర్.సి.ఎ గాల్వనైజ్డ్ రేకులతో మెషీన్లమీద తయారుచేయబడ్డాయి. వాటిని నిరపాయముగా ఉపయోగించవచ్చును. పట్టుకొనుటకు వీలుగా వాటికి అంచులు కలవు మరియు వాటిలో ఎక్కువ కంకర పడుతుంది కనుక పని త్వరగా అవుతుంది. కనుక కట్టడపు పనులు అన్నిటికి తయబి మూకుళ్లను ఉపయోగించండి.



Tayabi
తయబి బకెట్ ఫ్యాక్టరీ, 174, లంబికరోడ్, కాంబాయి-3 పిన్ బ్రాంచి : 3 గేట్స్, అహ్మదాబాద్.

TB/TBF/TEL/60

రూ. 328/- ఖరీదైన అద్వితీయమగు ట్రాన్సిస్టర్ 'బసంత్'!



బసంత్, మూడు బ్యాండ్‌ల పోర్టబుల్ ట్రాన్సిస్టర్. ఇది అద్వితీయమైనదా? అవును. అద్వితీయమగు ట్రాన్సిస్టర్! దీనితో ప్రపంచములోని అన్ని స్టేషన్‌ల నుంచి వినిపిస్తుంది! సాటిలేని అందంతో కనిపిస్తుంది! ఇంకా విశేషాంశములు ఏవంటే: టెలిఫంకన్ బసంత్‌కు విశేషమైన పై డయల్ ఎరేంజ్‌మెంట్ వుండుటవలన దానిని పోర్టబుల్ మరియు టేబుల్ మోడల్ ట్రాన్సిస్టర్‌గా ఉపయోగించవచ్చును. పేరే వున్న బ్యాటరీ స్థలము (కంపార్ట్‌మెంట్) లో బ్యాటరీని త్వరగా సులభంగా మార్చుకోవచ్చును. ఇంకా ఏమిటంటే, దానికి 10 ట్రాన్సిస్టర్లు, డయోడులు, వేవ్‌లను మార్చుకోవడానికి 3 పుష్ బటన్ స్విచ్‌లు అత్యంత సమర్థతగల 10 సెం. మీ. స్పీకరు మరియు టోన్ కంట్రోల్ వున్నవి. కీచుమనడం, రోదన చెయ్యడం వుండవు.

TELEFUNKEN



టెలిఫంకన్
రేడియో యొక్క శబ్దం సుమధురం ఇదే దీని రహస్యం!

టెలిఫంకన్ ఇండియా లిమిటెడ్, జి-4. ఎన్. డి. ఎస్ ఇ, పార్టు I న్యూఢిల్లీ.

అమ్మకపు ప్రధాన ఏజెంట్లు : యు.సి. వి. భద్రయ్య & కంపెనీ, పటాల రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ * ఎంప్రెస్ ఎంపోరియం రాష్ట్ర సరి రోడ్డు, పశ్చిమగోదావరి (తణుకు.) * హిందుస్థాన్ ఏజన్సీస్, మెయిన్ రోడ్డు, రాజమండ్రి. * కాళిదాస్ రేడియోస్, బ్యాంకు వీధి, హైదరాబాద్ * ఉమా ఎలక్ట్రానిక్స్, 28-2-52/ఎ, సూర్యబాగ్ జంక్షన్, విశాఖపట్నం.

Bensons 4/TE-137 TEL

DAIRY SCIENCE COLLEGE,
NATIONAL DAIRY RESEARCH INSTITUTE
(INDIAN COUNCIL OF AGRICULTURAL RESEARCH)
ADMISSION NOTICE

Applications are invited for admission to the 1st year of the M.Sc. in Dairying, B.Sc. in Dairying (Dairy Technology), B.Sc. in Dairying (Dairy Husbandry), Indian Dairy Diploma (Dairy Technology) and Ph.D. courses at the National Dairy Research Institute, Karnal and for the Indian Dairy Diploma (Dairy Husbandry) and Indian Dairy Diploma (Dairy Technology) courses at the Southern Regional Station of National Dairy Research Institute, Adugodi Post, Hosur Road, Bangalore.

Printed prospectus and application form can be had from the Principal, Dairy Science College, National Dairy Research Institute, Karnal (Haryana) and the Officer-in-Charge, Southern Regional Station, National Dairy Research Institute, P.O. Adugodi, Hosur Road, Bangalore @ Rs. 1.50 by sending a crossed postal order. Money orders will not be accepted. Alongwith application for prospectus and application form a self addressed unstamped envelope (size 25×11 cm.) should be enclosed. Applications for admission at Karnal/Bangalore should be sent only to the Principal, Dairy Science College, Karnal (Haryana).

The number of seats available for different courses is as follows:

Name of the Centre	Name of the Course	No. of seats	Duration
National Dairy Research Institute, Karnal	Ph.D. (Honorary Research Worker)	20	2 years
	M.Sc. in Dairying	60	2 years
	B.Sc. in Dairying (Dairy Technology)	25	5 years
	B.Sc. in Dairying (Dairy Husbandry)	25	5 years
	Indian Dairy Diploma (Dairy Technology)	20	2 years
Southern Regional Station, National Dairy Research Institute, Bangalore	Ph.D. (Honorary Research Worker)	10	2 years
	Indian Dairy Diploma (Dairy Technology)	40	2 years
	Indian Dairy Diploma (Dairy Husbandry)	20	2 years

For Scheduled Castes/Tribes candidates 15% and 5% seats respectively are reserved. The Indian Dairy Diploma courses are also given at other centres viz. (i) Dairy Technology Institute, Aarey, Bombay-65, (ii) Dairy Science College, Institute of Agriculture, Anand, (iii) Allahabad Agriculture Institute, Allahabad and (iv) The West Bengal State Institute of Husbandry & Dairying, Haringhata, P.O. Mohanpur (Distt. Nadia), West Bengal. Candidates when sending applications should clearly indicate if they have applied for admission at any other centre. Candidates who wish to compete for State scholarships/nominations should contact appropriate authorities in their States listed below. They must also submit a duplicate copy of their application on the prescribed form to this office and it must be clearly stated on the top of the form that they are applying to their respective States also:—The Dairy Development Commissioner, Old Secretariat, Bombay-1; The Adviser on Dairy Development & Animal Husbandry, Government of West Bengal, Writers' Building, Calcutta-1; The Director of Animal Husbandry-cum-Milk Commissioner, Haryana State, Chandigarh; The Milk Commissioner, Madras State, Madras; The Milk Commissioner, Punjab State, Chandigarh; The Director of Agriculture, Gujarat State, Ahmedabad; The Principal Officer, Veterinary & Animal Husbandry Department, Manipur Territorial Council, Imphal; and The Dairy Development Officer, Territorial Council, Animal Husbandry Department, Agartala (Tripura). Other States: The Directors of Animal Husbandry — Mysore (Bangalore), Bihar (Patna), Himachal Pradesh (Simla), Orissa (Cuttack), Uttar Pradesh (Lucknow), Madhya Pradesh (Bhopal), Andhra Pradesh (Hyderabad), Rajasthan (Jaipur). Director of Dairy Development, Trivandrum, Jammu & Kashmir (Srinagar), Goa (Panjim). The Registrar of Cooperative Societies, U.P., (Lucknow).

Minimum Qualifications for Admission:

Indian Dairy Diploma: Indian Dairy Diploma (Dairy Technology), Higher Secondary or equivalent examination with English, Physics, Chemistry, Mathematics and for Indian Dairy Diploma (Dairy Husbandry), Higher Secondary or equivalent examination with Physics, Chemistry, English and Mathematics or English, Physics, Chemistry and Biology provided the candidate has passed the Matric/equivalent examination with Mathematics. The candidates for admission should secure not less than 45% marks in each of the Science subjects. The percentage of marks secured may be relaxed by 5% in the case of candidates belonging to Scheduled Castes/Scheduled Tribes.

B.Sc. in Dairying Course: Higher Secondary or equivalent examination with English, Physics, Chemistry and Mathematics of the Panjab University or an examination of other University/Board recognised as equivalent thereto. The candidates should have secured not less than 55% marks in each of the Science subjects. Relaxation up to 5% in the minimum marks secured in the Science subjects can be made in case of Scheduled Castes/Tribes.

This may be noted that from 1967 admission Semester-System has been introduced and the duration of the courses has been increased from four to five years.

M.Sc. in Dairying Courses: (a) *Dairy Chemistry*: (i) B.Sc. (Dairying)/B.Sc. in Dairying (Dairy Technology/Dairy Husbandry); (ii) B.Sc. (Chemical Engineering & Technology); (iii) B.Sc. (Hons. School in Chemistry/Bio-Chemistry); (iv) B.Sc. with Chemistry/Bio-Chemistry and Physics/Mathematics with 50% marks in Chemistry/Bio-Chemistry and 50% marks in the aggregate; (v) B.Sc. with Chemistry and Physics/Mathematics provided he qualified in an additional paper of Dairy Chemistry-III of the final year of the B.Sc. in Dairying (Dairy Technology); and (vi) B.Sc. (Agri.) with Bio-Chemistry or Agricultural Chemistry as an elective subject. (b) *Dairy Husb

కృష్ణా, గుంటూరు జిల్లాలలో మురుగు పారుదల సౌకర్యాలు

ఎకరానికి రు.20లు వసూలుకు నిర్ణయం: మంత్రి శ్రీ సిద్దారెడ్డి వెల్లడి

తెనాలి, ఏప్రిల్ 29:

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తిఅయితే 36లక్షల ఎకరాలు సాగులోకి వస్తుందని నీటి పారుదల శాఖా మంత్రి శ్రీ శీలం సిద్దారెడ్డి గత 26వ తేదీన రావికంపాడు వద్ద మురుగుకాల్వ వంతెనకు శంకుస్థాపనచేస్తూ పేర్కొన్నారు.

శంకుస్థాపన మహోత్సవానికి మద్య నిషేధ నీటి సరఫరా పథకాలు ఏర్పాటు జరుగగల శాఖ మంత్రి శ్రీ వి. సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు.

వంతెన నిర్మాణం సాధ్యమైనంత త్వరగా పూర్తి కావడానికి అధికారులు తగు చర్య తీసుకునే విధంగా చూస్తామని శ్రీ సిద్దారెడ్డి అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసుకు గల ప్రతిష్ఠను వివరించారు.

స్వాతంత్ర్యానికి పూర్వం పోలీసు శాఖ వారు శాంతి భద్రతలను కాపాడుతుండడం, రెవిన్యూవారు శిస్తు వసూలు చేయడం ముఖ్య విధులుగా ఉండేవన్నారు. స్వాతంత్ర్యానంతరం అనేక విధులకు ప్రాముఖ్యం వచ్చిందని, అభివృద్ధి కార్యక్రమాలు అమలు ముఖ్యమైనదిగా ఆయన పేర్కొన్నారు.

ప్రతివారికీ ప్రాథమికఅవసరాలను సమకూర్చాలని ప్రభుత్వం వాంఛిస్తున్నదన్నారు.భూమి శిస్తు సకాలంలో సరిగా చెల్లించవలసిందని కొన్ని రాజకీయ ప్రయోజనాలు కల ప్రతిపక్షాల వారు చెప్పిన మాటలకు పెడత్రోవ పట్టవద్దని ఆయన కోరారు.

మురుగు పారుదల సౌకర్యం

కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాల శాసన సభ్యులను సమావేశ పర్చడం జరిగిందని మురుగు పారుదల సౌకర్యాల కోసం ఎకరానికి 20 రూపాయిలు వసూలు చేయాలని నిర్ణయించడం జరిగిందని శ్రీ సిద్దారెడ్డి అన్నారు. చట్టం ద్వారా ముగు కాల్వ సెస్సును వసూలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రం అంతటా మురుగు నీటి పారుదల శాశ్వత సౌకర్యాల కోసం 30 కోట్ల రూపాయలు కావాలన్న మిత్రా సంఘం సిఫారసులను ఆయన ప్రస్తావించారు.

నీటిపారుదల సౌకర్యాల విషయం వివరిస్తూ గుంటూరు ఛానెల్, గోదావరి బరాజు, పోలవరం ప్రాజెక్టు వంటి పథకాలకు ఎకరానికి 20 రూపాయలు అభివృద్ధి పన్ను వసూలు చేయడం జరుగుతుందని, పేర్కొన్నారు. దానిని ముందుగా చెల్లించ వలసిరదిగా రైతులకు విజ్ఞప్తి చేశారు.

షెడ్యూలు కులాలకు, తెగలకు ఇళ్ల స్థలాలు ఉచితం, కేటాయించే నిధులు గత సంవత్సరంకన్నా రెట్టింపు చేయడం జరిగిందన్నారు.

రావికంపాడు వద్ద శంకు స్థాపన చేసిన వంతెన నిర్మాణానికి 27 వేల రూపాయిలు ఖర్చు కాగలదని అంచనా. ఈ వంతెన నిర్మాణం పూర్తి అయితే నీరు సక్రమంగా పారుతుంది. కాల్వ ఎక్కువగా పొంగడం వల్ల పొలాలు మునిగి భారీఎత్తున పంటలకు నష్టం సంభవిస్తున్నది.

అతిథులకు శ్రీ ఉప్పల వెంకట సుబ్బయ్య స్వాగతం చెప్పారు. ఆహ్వాన సంఘం తరపున నీటిపారుదల మంత్రికి స్వాగత పత్రం సమర్పించారు.

మద్యనిషేధ శాఖ మంత్రి శ్రీ వెనిగళ్ల సత్యనారాయణరావుకు శ్రీ కె. వెంకటేశ్వర్లు స్వాగత పత్రం సమర్పించారు. రావికంపాడు గ్రామ పంచాయితీ తరపున మంత్రులిద్దరికి శ్రీ కె. మాధవరావు సన్మానపత్రాలు సమర్పించారు.

హరిజనులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని బీదల పరిస్థితులు మెరుగుదలకు తోడ్పడాలని కోరుతూ శ్రీ ఎన్. జేమ్సుమంత్రులిద్దరికి వినతి పత్రాలు సమర్పించారు.

ఆ గ్రామస్థుడు, సినిమా నటుడు శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ నాగార్జునసాగర్‌కు తగిన నిధులను కేంద్రం ఇవ్వడం లేదని, ఇది విచారకరమని పేర్కొంటూ, ఆర్థిక సహాయం కోసం కేంద్రంపై వలుకు బడిని ఉపయోగించవలసిందిగా నీటి పారుదల మంత్రిని కోరారు. నాగార్జునసాగర్ పూర్తి అయితే అది దేశానికంతటికీ 'అన్నపూర్ణ' కాగలదన్నారు.

అమృతలూరు సమితి అధ్యక్షులు శ్రీ బె. ఆదినారాయణ సమితిలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

వంతెన నిర్మాణం విషయంలో గ్రామస్థుల కృషిని అభినందించారు. శ్రీ నాదెళ్ల సత్యనారాయణ కూడా ప్రసంగించారు.

శ్రీ ఉప్పల వెంకట సుబ్బయ్య వందన సమర్పణ చేశారు.

అమృతలూరులో మంచినీటి సరఫరా

మద్యనిషేధ శాఖ మంత్రి శ్రీ వెనిగళ్ల సత్యనారాయణరావు అమృతలూరులో ఇటీవల రక్షిత మంచినీటి సరఫరా పథకానికి ప్రారంభోత్సవం చేశారు.

ఈ పథకానికి 60 వేల రూపాయిలు కాగలదని అంచనా. అందులో గ్రామ పంచాయితీకి ఋణం 15 వేలు, 45 వేల రూపాయిలు గ్రాంటు.

ఎలప్రోలు, చానకి గ్రామాలకు మంచి

Printed and Published for Nageswara Rao Estates Private Ltd by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor : S Sambha Prasad, Phone : Vijayawada 5667 5226.

రాష్ట్రపతి కేంద్రానికి ఏజెంటు కారాదు

సుబ్బారావు అభిప్రాయం

బెంగుళూరు, ఏప్రిల్ 28 : రాష్ట్రపతి, గవర్నర్లు "అన్ని రాజకీయ పక్షాల సద్భావాన్ని, గౌరవాన్ని చూరగొనాలంటే, వారు కేంద్ర ప్రభుత్వ ఏజెంట్లుగా ఉండరాదని" మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావు నేడు ఇక్కడ అన్నారు.

కర్ణాటక పత్రికా రచయితల సంఘం వార్షిక సమావేశంలో శ్రీ సుబ్బారావు రాష్ట్రపతి, గవర్నర్ల అధికారాలను గూర్చి మాట్లాడుతూ ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

కేంద్రంలో ప్రధాన మంత్రిని లేదా రాష్ట్రాలలో ముఖ్య మంత్రులను నియమించడంలో గాని, బర్తరఫ్ చేయడంలో గాని, పార్లమెంటును లేదా రాష్ట్ర శాసన సభలను రద్దు చేయడంలో గాని రాష్ట్రపతి లేదా గవర్నరు ఇతరుల సూచన తిరస్కరించి, రాజ్యాంగ రీత్యా తమకు గల విచక్షణాధికారాలను వినియోగించుకుని వ్యవహరించాలని ఆయన అన్నారు.

రాష్ట్రపతి, గవర్నరు ఇలాంటి విషయాలలో తమ విచక్షణాధికారాలను వినియోగించుకోవడంతో పాటు, కేంద్ర— రాష్ట్ర సంఘర్షణల వల్లను లేదా అంతర్రాష్ట్ర సంఘర్షణల వల్లను ఉత్పన్న మయ్యే సమస్యలను అధిగమించేందుకు సత్సంప్రదాయాలను ఏర్పాటు చేయాలని శ్రీ సుబ్బారావు సూచించారు.

"కేంద్రంలో కాంగ్రెసు ప్రభుత్వం, కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు పని చేస్తూండటం దుర్భాగ్య అని (సత్సంప్రదాయాలు) అత్యంతావశ్యకం" అని కూడా ఆయన అన్నారు.

గవర్నర్ల నియామకానికి సంబంధించి నంత వరకు రాష్ట్రపతి, ప్రధాన మంత్రిని, ప్రధాన న్యాయమూర్తిని, ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులను, ప్రతిపక్ష నాయకులను సంప్రదించి, గవర్నర్లను నియమించాలని శ్రీ సుబ్బారావు అభిప్రాయపడ్డారు.

తిమ్మారెడ్డి వ్యాఖ్యపై లోక్‌సభలో రగడ

(1వ పేజీ తరువాయి)

ఆయన విమర్శించారు.

ఇంత జాతీయ ప్రాధాన్యంగల సమస్యపై పార్లమెంటు చేతులు కట్టుకుని పూరికే చూస్తూ ఉండజాలదని, ఈ విషయంలో చొరవ తీసుకొని స్వయంగా దర్యాప్తు చేయాల్సి ఉంటుందని యాదవ్ అన్నారు.

రాబరే చర్చను ప్రారంభిస్తూ, దేశీయాంగ మంత్రి సభలో స్వేచ్ఛగా చర్చ సాగకుండా చేస్తున్నారని అన్నారు. అంతేగాక అసలు మరో మంత్రి వి.బి. రాజు ద్వారా తిమ్మారెడ్డిచే,ఆయన వ్యాఖ్యపై ఖండన జారీ చేయించింది కూడా దేశీయాంగమంత్రేనని రే ఆరోపించారు.

శ్రీ చవాన్: ఒక మంత్రి బాధ్యతారహితంగా చేసిన ప్రకటన గురించి మనం చర్చిస్తున్నాం. కాని దురదృష్టవశాత్తు ఇక్కడ వారు కూడా అదే చేస్తున్నారు.

మధులిమాయే (ఎస్. ఎస్. పి.): మీరు మీ ధర్మాన్ని నిర్వర్తించడం లేదు. మీరు రాజీనామా ఇవ్వాలని అడుగుతున్నాం.

కన్వర్‌లాల్ గుప్తా: చక్రబంధంలో ఇరుక్కున్నపుడు రాజకీయ నాయకులకు తాము అన్న మాటలను ఖండించడం ఆఖరి ఆయుధం. ఆంధ్ర వ్యవసాయమంత్రికి సంస్కారం లేదు. హరిజనులు దొంగలు కారు. "20 ఏళ్లుగా స్వార్థానికి వాళ్లను ఉపయోగించుకున్న రాజకీయవాదుల"కు ఈ విశేషణాలను పర్తింప చేయడం సబబుగా ఉంటుంది.

"ఆంధ్ర ముఖ్యమంత్రి పై మాకున్న విశ్వాసం కూడా పూర్తిగా పోయింది. యదార్థం ఏమిటో తెలుసుకునేందుకు పార్లమెంటరీ సంఘాన్ని నియమించి, కేంద్ర పరిశోధక సంస్థతో దాన్ని లభించేట్లు చేయాలి. ఇలాంటి విషయాలు దేశానికి సిగ్గుచేటు" అని గుప్తా అన్నారు.

హరిజన సమస్యలను గురించి దేశంలో సృష్టిస్తున్న వాతావరణం చూస్తే వణికి నేను ఆగ్రహావేశుడనవుతున్నాను.అయితేఇలాంటి వాటిల్లో ఇందుకు సంబంధించిన మంత్రి ప్రకటనపై ఆధారపడలేను. అందుకే ఈ వ్యవహారం స్వయంగా చూడమనిముఖ్యమంత్రిని కోరాను అని శ్రీ చవాన్ వివరించారు.

శ్రీ ఎస్. ఎ. డాంగే (సి. పి. ఐ) శ్రీ శివాజీ రావు దేశ్‌ముఖ్ (కాం)లు ఆంధ్ర ప్రభుత్వం, రాజ్యాంగం పాలి ఇచ్చిన హక్కులను కుంచితం చేసి వేస్తున్నదని, ఆంధ్ర ప్రభుత్వం "దోషి కాబట్టి" తన చర్యలపై తీర్పుచెప్పే అధికారం నికి లేదని, ఆంధ్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని కోరారు.

శ్రీధరన్ కూడా, ఆంధ్ర ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేయాలన్నారు. శ్రీ తిమ్మారెడ్డి ఆ మాట అనే ఉంటారని, కామరాజు సంజీవయ్యతో క్రితం కాంగ్రెస్ కార్య వర్గ సమావేశంలో అన్నట్లుగా శ్రీధరన్ ఆరోపించారు. "అంద వయ్యన్ అప్పుడిదా—అప్పటి సొల్లి ఇరుకుం" అని తమిళంలో కామరాజు సంజీవయ్యతో అన్నారని, ఆయన (తిమ్మారెడ్డి) అలాంటివాడేనని, అటువంటి వ్యాఖ్య చేసే ఉండవచ్చునని శ్రీధరన్ అన్నారు.

శ్రీ పి.ఆర్. టాకూర్ (సస్) మాట్లాడుతూ హరిజన సభ్యులందరిని వర్జలందుగ నివ్వాలని సూచించగా సభాపతి ఎవరు హరిజన సభ్యులో తన కెలా తెలుస్తుందన్నారు. మీకు తెలిసి ఉండాలి అని టాకూర్ అన్నారు.

ఆ తరువాత టాకూర్ అసమ్మతి సూచకంగా సభ నుంచి వెళ్లిపోయారు. వెళ్లేటప్పుడు సమర్‌గుహ (పి. ఎస్. పి) ప్రశ్న అడుగటానికి లేవగా ఆయన చేతుల్లోని కొన్ని కాగితాలు లాగుకొని వెళ్లినట్లు కన్పించింది.

షెడ్యూల్డు తరగతుల జాతుల కమిషన్ అధ్యక్షుణ్ణి పార్లమెంటరీ దర్యాప్తు సంఘంలో వేయాలని గుహో సూచించారు.

(యు. ఎస్. ఐ)

ఇందిరాగాంధీ, సెలాసీ చర్చలు

(1 వ పేజీ తరువాయి)

ఉన్నదని అన్నారు.

ఉభయ నాయకులు 20 నిమిషాలు సేపు ప్రయివేటుగా చర్చలు జరిపారు. అనంతరం వారి సహాయకులతో కలసి చర్చలు జరిపారు. భారత్ వైపున ఈ చర్చలలో రక్షణ మంత్రి శ్రీ స్వరన్‌సింగ్, వాణిజ్య మంత్రి శ్రీ దినేష్‌సింగ్, విదేశ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ బి. ఆర్. భగత్, ఉప మంత్రి శ్రీ సురేంద్ర పాల్‌సింగ్, ఇథియోపియాలో భారత రాయబారి శ్రీ కె. ఎల్. మెహతా, రాయబారిగా నియమితులైన శ్రీ ఒ. వి. అలగేశన్, విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో కార్యదర్శి శ్రీ రాజేశ్వర దయాల్, విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో కార్యదర్శి శ్రీ రాజవాడెలు పాల్గొన్నారు.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం ఒప్పందంపై ఉభయ నాయకులు ఒకరి అభిప్రాయాలు మరొకరు తెలుసుకున్నారు. ఈ ఒప్పందం ప్రస్తుత స్వరూపంలో తాము సంతకం చేయబోమన్న భారత్ వైఖరిని శ్రీమతి ఇందిరా గాంధి పునరుద్ఘాటించారు.

ఈ ఒప్పందం సంపూర్ణ నిరాయుధీకరణకు దారితీసే చర్య కాకపోయినా, ఇది ఒక "ముందడుగు" అని ఇథియోపియా చక్రవర్తి పేర్కొన్నట్టు తెలుస్తున్నది. ఈ ఆయుధ పోటీ కొనసాగడం ప్రమాదకరమని, వృథా అని ఆయన చెప్పినట్టు తెలుస్తున్నది.

భారత్—పాకిస్తాన్ సంబంధాలను గురించి ప్రస్తావిస్తూ శ్రీమతిఇందిరాగాంధి తాష్కెంట్ ఒప్పందం అమలుకు భారత్ జరిపిన కృషిని వివరించారు.

పాకిస్తాన్‌తో నిర్యుద్ధ సంధిని కుదుర్చుకొనడానికి కూడా భారత్ సంసిద్ధత తెలిపిందని, కాని ఆవల పక్కం నుంచి సమాధానం లేదని ఆమె తెలిపారు.

పశ్చిమాసియా పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నట్టు ఉభయ నాయకులు పేర్కొన్నారు. ఈ సంక్షోభంలో చేరి ఉన్న మానవతా సమస్యలను గురించి శ్రీమతి ఇందిరా గాంధి ప్రస్తావించి, మాయజు కాల్వ మూసివేయడం వల్ల భారత్ ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియ జేశారు.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం ఒప్పందం

ఆమోదానికై సమితిలో ఫిన్‌లాండ్ తీర్మానం

ఐక్యరాజ్య సమితి, ఏప్రిల్ 28: అణ్వస్త్ర వ్యాప్తి నిరోధానికి రెండు అగ్రరాజ్యాలు రూపొందించిన ముసాయిదా ఒప్పందాన్ని ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధిసభచే ఆమోదించేసే ఒక తీర్మానాన్ని కొన్ని చిన్న దేశాలు కలిసి రూపొందిస్తున్నవి. వచ్చే బుధవారం నాడు సమితి సర్వ ప్రతినిధిసభ ప్రధాన రాజకీయ సంఘం ముందు ఈ తీర్మానం ప్రవేశ పెట్టబడుతుంది. దవుత్య వర్గాలవారు నేడు చెప్పారు.

ఫిన్‌లాండ్ రూపొందించబడిన ఈ తీర్మానాన్ని డెన్మార్కు, ఫిన్‌లాండ్, కెనడా, ఐర్లాండ్, నెదర్లాండ్స్, బల్గేరియా, ఫిలిప్పీన్స్, మొరాక్కో, సూడాన్ [illegible] సమర్థించగలవని తెలుస్తున్నది.

కాని భారత్, ఫ్రాన్స్, [illegible] రొమేనియా, బ్రెజిల్, అర్జెంటీనా, చిలీలు [illegible] పోయిదా ఒప్పందంపట్ల కొన్ని అభ్యంతరాలు తున్నవి. కొన్ని ఆఫ్రికన్ దేశాలు [illegible] టాంజానియా, కీన్యా, సోమాలియా [illegible] తీర్మానాన్ని ఆమోదించకపోవచ్చు.

ఖట్మాండూ, ఏప్రిల్ 29: నేపాల్ ప్రధాని శ్రీ కీర్తినిధిబిస్తా తమ వెలాళరుల చైనా సందర్శిస్తారు.

ఇది కేవలం సౌహార్ద సంబంధమైన యాత్ర అని నేపాల్ విదేశాంగమంత్రిత్వ శాఖ ప్రకటించింది.

తుందాలభారతి...నాగేశ్వరరావు
బలాకి రాజశ్రీ...నాగేశ్వరరావుల
ప్రేమసన్నివేశాలు గిలిగింతలుపెడతాయి!
సుందరతాత్మనమాతా సమర్పించు రాజ్యంపాలజక్షన్సు వారి
గోవుల గోపన్న
నిర్మాతలు శ్రీధరరావు * లక్ష్మీరాజ్యం * దర్శకత్వం సి.యస్.రావు
గోవులు రాజశ్రీ

ఇ(జేల్‌ను ఎదుర్కొనేమార్గం

అరబ్ రాజ్యాల కూటమి

దౌత్యప్రతినిధి వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 28: ఇజ్రేల్ తమ దురాక్రమణను విరమించని పక్షంలో అరబ్బులు వారి భూభాగమునకు విమోచన సాధించటానికి "వేరొక మార్గం" ఆలోచించవలసి వుంటుంది అని భారత్‌లో అరబ్ రాజ్యాల కూటమి దవుత్య ప్రతినిధి శ్రీ అబ్బాస్ సీఫ్‌ఎల్ నాసర్ నేడిక్కడ పేర్కొన్నారు.

భారత్, మధ్యప్రాచ్య మైత్రీ సంఘం ఆధ్వర్యంలో జరిగిన సభలో మాట్లాడుతూ, శ్రీ నాసర్ "మరొక యుద్ధం వలన కలుగగల పరిణామాల గురించి కూడా అరబ్బులు ఆలోచిస్తున్నారు"ని పేర్కొన్నారు.

మధ్యప్రాచ్యం కీలకమైన ప్రాధాన్యం గల ప్రదేశం అనీ, అందుచే పెద్ద రాజ్యాలు అక్కడ మిత్రులుగా వుండాలనిఅభిలషిస్తున్నదనీ,అయితే అట్టి మైత్రివలన మధ్యప్రాచ్య దేశాలు పెద్ద రాజ్యాలకు ఉపగ్రహ దేశాలుగా తయారవటం జరుగుతుందనీ "అట్టి పరిస్థితిని మేము ఆమోదించ జాల"మనీ ఆయన వివరించారు.

ఫ్రాన్సు నిష్క్రమణ అనంతరం అక్కడ శూన్య వుండకూడదని అమెరికా భావిస్తున్నదనీ, అమెరికాకు మధ్యప్రాచ్యం కీలక ప్రాధాన్యం అయిన ప్రదేశం అనే యీ కారణం ఇజ్రాయెల్ ఆలోచనా వైఖరికి ఆధారభూతంగా వున్నదనీ, తనకు అమెరికా మద్దతు, సమితిలోను, యుద్ధ రంగంలోను కూడ వుండగలదని ఇజ్రాయెల్ కు గట్టి విశ్వాసం వున్నదనీ ఆయన చెప్పారు.

అందుచే ఇజ్రాయెల్‌ను ఒక దేశంగాకాక, ఒక పెద్ద రాజ్యపు కీలుబొమ్మగా ఎదుర్కొనవలసి వుంటుంది అని నాసర్ పేర్కొన్నారు.

యువజన కాంగ్రెస్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28: దిగనాడిల్లిపోతున్న యువజన పరిస్థితిని,ఈ పరిస్థితి నిరోధంలో యువజనం పాత్రను పరిశీలించడానికి యువజన కాంగ్రెస్ జాతీయసమితి త్వరగా సమావేశపర్చాలని మండలి సభ్యులు కోరారు.

పార్టీల ఫిరాయింపు, మధ్యంతర ఎన్నికలు, పంచాయతీలకు కాంగ్రెస్ వైఖరి మొదలైన అంశాల గురించి కూడా పరిశీలన జరపాలని యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ రాజ్‌కిషన్ ఛోప్రా ప్రారంభించిన ఈ ప్రతిపాదన కోరుతున్నది.

ఇండియన్ ఆయిల్
లుఫ్తాన్సా
కుకూడా రీఫ్యూయెలింగ్
సర్వీసు చేస్తున్నది



ఇండియన్ ఆయిల్‌కు మరొక సుప్రసిద్ధ అంతర్జాతీయ ఎయిర్‌లైన్ లుఫ్తాన్సాను సేవించగల మహదవకాశం అబ్బినది. లుఫ్తాన్సా ఇండియాలో ఇండియన్ ఆయిల్ యొక్క రీఫ్యూయలింగ్ సర్వీసును వినియోగించుకొన దానికి ఎంచుకొన్నది

జర్మన్ ఎయిర్‌లైన్ అయిన లుఫ్తాన్సా రీఫ్యూయలింగ్ (ఇంధనాన్ని తిరిగి నింపటం)తోసహా తనకార్య కలాపాలన్నిటిని సకాలంలో, సమర్థంగా జరిపించటంలో అంకుఠితమైన నిశ్వాసం కలది. కాగా, అంతర్జాతీయ విమానమార్గాల సేవలో తనకున్న అనుభవంతో ఇండియన్ ఆయిల్ ఏవియేషన్ రీఫ్యూయలింగ్‌ను సాంకేతిక నైపుణ్యతతో జరుపుచున్నది.

ఈనాడు, ఇండియా అంతనూ గొలుసుకట్టినట్లు ఏబదికిపైబడిన రీఫ్యూయలింగ్ స్టేషన్లు కలిగినదై ఇండియన్ ఆయిల్ తన వైమానిక ఇంధనాని శుద్ధీకరాగారంలో తయారైనది మొదలు విమానానికి చేర్చబడేవరకు అడుగడుగునా పరీక్ష చేస్తూ మిక్కిలి శ్రేష్ఠమైన సరకుమాత్రమే విమానంలోకి ఎక్కబడేటు నిశ్చయంగా గమనిస్తూన్నది. సంపూర్ణ శిక్షణపొంది సమర్థులైన సిబ్బంది ఏవియేషన్ రీఫ్యూయలింగ్ పనిని భరవసాతో నిర్వహిస్తున్నారు.

INDIANOIL

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్